హైదరాబాద్ వార్త

చారిత్రక కట్టడాల పరిరక్షణకు

ప్రభుత్వం కృషి

-3.64 కోట్ల రూపాయలతో మచిలీకమాన్ పునరుద్ధరణ

-షేర్-ఎ-బాతిల్ కమాన్‌కు మరమ్మతులు, చార్మినార్‌లోని ఫౌంటెన్ సుందరీకరణ : మంత్రి జూపల్లి కృష్ణారావు

చార్మినార్‌ను సందర్శించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

చార్మినార్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపదను అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. చార్మినార్ నియోజకవర్గం శాసన సభ్యులు మీర్ జుల్ఫికర్ అలీ, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి గౌతమి, రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్‌రావుతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్‌ను సందర్శించారు. చార్మినార్, గుల్జార్ హౌస్ పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. మంత్రి కృష్ణారావు అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కృష్ణారావు మాట్లాడుతూ చారిత్రక కట్టడాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా మచిలీ కమాన్ పునరుద్ధరణ కోసం ఇప్పటికే కుడా 3.64 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే టెండర్లు నిర్వహించి పనులు ప్రారంభిస్తామని, షేర్-ఇ-బాతిల్ కమాన్ మరమ్మతుల పనులను కూడ తక్షణమే చేపట్టాలని, చార్మినార్ వద్ద ఉన్న ఫౌంటెన్‌ను పర్యాటకులు ఆకర్షించేలా సుందరీకరించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు రూపొందించిన నూతన పర్యాటక విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక కేంద్రాలను అభివృది చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. హైదరాబాద్ నగరాన్ని పర్యాటక పరంగా ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

దేశ విదేశాలు నుంచి వస్తున్న పర్యాట కుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించి, నగర వారసత్వ సంపదను కాపాడుతునే అధునిక హం గులు అద్దుతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ప్రమాదరహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో సిపి సజ్జనార్

-రోడ్డుభద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలి

-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

చిన్నారులకు హెల్మెంట్‌లు పంపిణీ చేస్తున్న సిపి సజ్జనార్

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం టీజీఐసిసిసి ఆడిటోరియంలో రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఖైరతాబాద్ జోన్ పరిధిలోని 10 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల నుండి సుమారు 400 మంది కమిటీ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈసదస్సులో సిపి సజ్జనర్ ముఖ్య అతిథిగా పాల్గొని, రోడ్డు భద్రతపై సభ్యులకు కీలక సూచనలు చేశారు. హైదరాబాద్ నగరాన్ని ప్రమాద రహిత నగరంగా తీర్చిదిద్దడంలో రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. రహదారి ప్రమాదంలో ఇంటి యజమాని మరణిస్తే ఆ కుటుంబం మొత్తం వీధిన పడుతుందని, అటువంటి విషాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రతి కాలనీ, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు తమ ప్రాంగణాల్లో "నో హెల్మెట్ నో ఎంట్రీ" బోర్డులను ఏర్పాటు చేసి, నిబంధనలను కఠినంగా అమలు చేయాలన్నారు. స్థానిక ట్రాఫిక్ సమస్యలను వాట్సాప్ గ్రూపుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువస్తే, ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడటం వంటి చర్యలు ప్రాణాంతకమని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులందరితో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా బాలల రహదారి భద్రతా దినం సందర్భంగా బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 అగ్రసేన్ కూడలి వద్ద చిన్నారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే 4 ఏళ్ల పైబడిన పిల్లలందరికీ తప్పనిసరిగా హెల్మెట్ ధరింపజేయాలని వాహనదారులకు అవగాహన కల్పించారు.

జిల్లా కలెక్టరేట్‌లో

రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో రోడ్డు భద్రత అవగాహన అలాగే హెల్మెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరేట్, ఇతర శాఖల సిబ్బందిలో ట్రాఫిక్ భద్రతపై అవగాహన, నిబంధనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత పై ప్రతి ఒక్క రోగాలు కలిగి ఉండాలని నిరంతరం నిబంధనలను పాటించడం ముఖ్యమన్నారు. చాలా మందికి అవగాహన ఉన్నప్పటికీ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంలో లోపాలు ఉండి ప్రమాద మరణాలకు దారితీస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా అలియా ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన పెంపొందించేందుకు ట్రాఫిక్ అవగాహన పార్క్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. రవాణా శాఖ జాయింట్ కమిషనర్ రమేష్, అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి లతో కలసి ఏర్పాటు చేసిన పార్కును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్, హెచ్చరిక, సమాచార సూచికలు పలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి శ్రీధర్, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి పురుషోత్తం రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి విజయలక్ష్మి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ రెడ్డి, రవాణా శాఖ అధికారులు, సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ అవగాహన పార్కును పరిశీలిస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి తదితరులు

ప్రాపర్టీ టాక్స్ టార్గెట్ -1,166 కోట్లు

-ముందుగా చెల్లిస్తే 5శాతం రాయితీ

-'ఎర్లీ బర్డ్' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-నగర ప్రజలకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ పిలుపు

ఎర్లీబర్డ్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అడిషనల్ కమిషనర్ ప్రియాంక ఆల తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: 2026-27 సంవత్సరానికి సంబంధించి ముందస్తు ఆస్తి పన్ను చెల్లించి ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు. ఈ మేరకు బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కమిషనర్ ప్రియాంక ఆలతో కలిసి ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)కి సంబంధించిన మొత్తం ప్రాపర్టీ టాక్స్‌ను ముందుగానే చెల్లించే వారికి 5 శాతం రాయితీ లభించనుందన్నారు. ప్రాపర్టీ ట్యాక్స్ పే చేసేవారికి ఈ నెలంతా ఎర్లీ బర్డ్ స్కీమ్ అందుబాటులో ఉందని ఏప్రిల్ నెలలో ప్రాపర్టీ ట్యాక్స్ పేమెంట్ చేస్తే 5 శాతం డిస్కౌంట్ పొందవచ్చు మూడు కార్పొరేషన్ల పరిధిలో ఇప్పటి వరకు ఎర్లీ బర్డ్ ఆఫర్ ద్వారా 261 కోట్లు వసూలైందన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 93 కోట్లు, సైబరాబాద్ పరిధిలో 106 కోట్లు, మల్కాజిగిరి 61 కోట్లు వసూలైంది తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో 11 లక్షల 47 వేల ప్రాపర్టీలు ఉన్నాయని ఇందులో 8 లక్షల 83 వేలు రెసిడెన్షియల్ కాగా 2 లక్షల 64 వేలు కమర్షియల్ ప్రపర్టీలు ఉన్నాయన్నాని తెలిపారు. అందులో ఇప్పటివరకు లక్షా 14 వేల మంది ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించారని గతేడాదితో పోలిస్తే కొంచెం ఈసారి తక్కువగా వసూలు అయిందన్నారు. కమర్షియల్ ప్రాపర్టీల ట్యాక్స్ వసూలు పైన ఎక్కువ ఫోకస్ పెట్టామని ఈ ఆర్థిక సంవత్సరానికి జీహెచ్ఎంసీ పరిధిలో 1,166 కోట్లు ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు టార్గెట్ గా పెట్టుకున్నామని తెలిపారు. అలాగే మూడు కార్పొరేషన్ల పరిధిలో 2,800 కోట్లు టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. అలాగే మూడు కార్పొరేషన్ల అప్పుల విభజన పై ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందిదని తెఇపారు. అలాగే ప్రతీ శనివారం స్పెషల్ డ్రైవ్ ద్వారా నగరంలో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగిస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు.

ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి

ఎర్లీబర్డ్‌కు సంబంధించి రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కమిషనర్ వినయ్ కృష్ణరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎర్లీ బర్డ్ పథకాన్ని ప్రతి ఆస్తి పన్ను చెల్లింపుదారు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి సూచించారు. ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని తెలిపారు. బుధవారం తార్నాకలోని ఎంఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎర్లీ బర్డ్ పథకాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30 మధ్య ఆస్తి పన్ను చెల్లించిన వారికి 5 శాతం రాయితీ లభిస్తుందని వివరించారు. గత 15 రోజుల్లోనే రూ.61.95 కోట్ల ముందస్తు పన్ను చెల్లింపులు జరిగాయని, దీని ద్వారా పన్ను చెల్లింపుదారులకు రూ.3.1 కోట్ల రాయితీ లభించిందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎర్లీ బర్డ్ పథకం ద్వారా రూ.240 కోట్ల ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.260 కోట్ల ఆదాయం సాధించే లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ముందస్తు చెల్లింపుల ద్వారా నగరపాలక సంస్థకు ఆదాయం పెరగడంతో పాటు పన్ను చెల్లింపుదారులకు ఆర్థిక లాభం చేకూరుతుందని చెప్పారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. చెక్కులపై తప్పనిసరిగా సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ పేరునే నమోదు చేయాలని, జీహెచ్ఎంసీ పేరుతో చెక్కులు ఇస్తే అవి చెల్లవని స్పష్టం చేశారు. ఎర్లీ బర్డ్ పథకంపై విస్తృత ప్రచారం కోసం పోస్టర్లు, పాంప్లెట్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు రాధికా గుప్తా, సంచిత్ గంగ్వార్ తదితరులు పాల్గొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తే సీజ్: కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి నిర్దిష్ట గడువులో నాలాల డీసిల్టింగ్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీచేశారు.

నిభందనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు : కమిషనర్

నగరపాలక సంస్థ అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే భవనాలను సీజ్ చేయడంతో పాటు జరిమానాలు విధిస్తామని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి హెచ్చరించారు. 99 రోజుల కార్యాచరణ - ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం తిరుమల నగర్, కృష్ణా నగర్, నాచారం, రాఘవేంద్ర నగర్, కార్తికేయ నగర్ ప్రాంతాల్లో కమిషనర్ అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. తిరుమల నగర్‌లో వాణిజ్య సముదాయాలను పరిశీలించిన కమిషనర్ ట్రేడ్ లైసెన్సుల స్థితిని తనిఖీ చేశారు. సక్రమంగా నిర్వహించని ప్లాంటర్ బాక్స్‌లను తొలగించాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న భవనాల్లో నిబంధనలకు అనుగుణంగా సెట్‌బ్యాక్‌లు పాటించాలని సూచించారు. కృష్ణా నగర్‌లో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘ సభ్యులతో సమావేశమై వారి ఆర్థిక పరిస్థితి, రుణ సౌకర్యాలపై చర్చించారు. ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకుని స్థిరమైన ఆదాయం పొందేలా మార్గనిర్దేశం చేశారు. మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్‌లోని ఓ వాణిజ్య భవనంపై జరిగిన ఉల్లంఘనలను కమిషనర్ సమీక్షించారు. సెల్లార్ జీ ప్లస్ మూడు అంతస్తులకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, అదనంగా రెండు అంతస్తులు నిర్మించడం, రహదారి ఆక్రమణ జరగడం వంటి తీవ్రమైన ఉల్లంఘనలు గుర్తించడంతో పట్టణ ప్రణాళిక శాఖ ఆ భవనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నాచారం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రాఘవేంద్ర నగర్‌లోని మరో వాణిజ్య భవనం కూడా నిబంధనల ఉల్లంఘనల కారణంగా సీజ్ చేసినట్లు వెల్లడించారు. అనుమతించిన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణం చేపట్టడమే కాకుండా, సుమారు రూ.14 లక్షల ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకుండా ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్తికేయ నగర్‌లో నాలాల డీసిల్టింగ్ పనులను పరిశీలించిన కమిషనర్, పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి నీటి ప్రవాహం సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

కుటుంబ సభ్యులను వేధిస్తున్న సోదరుడిని హత్య చేసిన అన్న

మలక్ పేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మద్యానికి బానిస తరచు మద్యం సేవించి ఇంటికి వచ్చి తల్లి నీ, కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేస్తున్న సోదరుడిని అన్న కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం చాదర్ ఘాట్ ఉస్మాన్ పూరలో హాషీమ్ హుస్సేన్ కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు. కాగా అతని సోదరుడు సఫ్దర్ హుస్సేన్ (22) గత 6 నెలల నుంచి మద్యానికి బానిస అయి తరచు మద్యం సేవించి ఇంటికి వచ్చి తల్లితో పాటు కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేస్తున్నాడు. కాగా బుధవారం ఉదయం సఫ్దర్ మద్యం సేవించి ఇంటికి వచ్చి మద్యం మత్తులో కుటుంబ సభ్యులతో ఘర్షణకు దిగాడు. దీంతో సఫ్దర్ హుస్సేన్ అన్న హషీమ్ హూస్సెన్ కత్తి తో తన సోదరుడు సఫ్దర్ హుస్సేన్ పై దాడి చేసి హత్య చేశాడు. సమాచారం తెలియడంతో చాదర్ ఘాట్ పోలీసులు వెంటనే సంఘటన ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీ కి తరలించారు. నిందితుడు హాషీమ్ హుస్సేన్ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ కాసాని బ్రహ్మ మురారి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుళ్లిన చేపలు డెలివరీ

-బ్లింకెట్ సంస్థపై పోలీసులకు ఫిర్యాదు

కార్వాన్, ఏప్రిల్ 15(ప్రభాతవార్త) మెహదీపట్నంలో బ్లింకిట్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఆర్డర్ చేయగా పాడైపోయిన చేపలు డెలివరీ అయ్యాయని మహిళ ఆరోపిస్తూ బ్లింకిట్ సంస్థపై ఒక మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్లింకిట్ అనే ప్లాట్‌ఫామ్ ద్వారా ఆర్డర్ చేయగా తనకు కుళ్ళిన చేపలు డెలివరీ అయ్యాయని ఆమె ఆరోపించారు. ఆ మహిళ బ్లింకిట్ అనే కంపెనీని సంప్రదించినా సరైన స్పందన రాకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన ఆన్లైన్ ఫుడ్ డెలివరీలలో ఆహార భద్రత, జవాబుదారీతనంపై ఆందోళనలను రేకెత్తిస్తోందన్నారు.

బ్యాంకులో గుండెపోటుతో వృద్ధుడు మృతి

తార్నాక, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : హబ్సిగూడలో విషాద సంఘటన చోటుచేసుకుంది. డబ్బులు డిపాజిట్ చేయడానికి బ్యాంకుకు వచ్చిన ఓ వృద్ధుడు గుండెపోటుతో మృతి చెందాడు. నాచారం ప్రాంతానికి చెందిన రిటైర్డు ఉద్యోగి లక్ష్మీనారాయణ బుధవారం మధ్నాహ్నం హబ్సిగూడలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు డబ్బులు జమ చేయడానికి వెళ్లారు. ఈ సందర్భంగా డిపాజిట్ స్లిప్‌లో వివరాలు రాస్తుండగా అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. అక్కడున్న బ్యాంక్ సిబ్బంది వెంటనే సమీప ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటే మృతికి కారణమని భావిస్తున్నారు. ఈ ఘటన స్థానికులను విషాదంలో ముంచెత్తింది. ఎండాకాలంలో ముఖ్యంగా వృద్ధులు అవసరమైనప్పుడు తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

ప్రారంభానికి సిద్ధంగా శాస్త్రిపురం ఆర్‌వోబి

- జిహెచ్ఎంసి ఆర్.వి.కర్ణన్

పనులను పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఛీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ బుధవారం శాస్త్రిపురం ఆర్‌వోబి, నల్గొండ ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్, జోనల్ కమిషనర్‌తో కలిసి వాటిని పరిశీలించి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఈసందర్భంగా కమి షనర్ మాట్లాడుతూ శాస్త్రీపురం ఆర్‌వోబి పూర్తి అయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందన్నారు. అలాగే నల్గొండ ఫ్లైఓవర్ వద్ద పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ముఖ్య భాగాలు పూర్తి దశకు చేరుకుంటున్నాయన్నారు. అప్ డౌన్ ర్యాంప్‌ల కోసం డెక్ స్లాబ్ కాంక్రీటింగ్ గిర్డర్ అమరిక పనులు జరుగుతున్నాయని తెలిపారు. పనులను జూన్ నాటికి పూర్తి చేయడానికి అవసరమైన వనరులను సమీకరించి వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఫీల్డ్ విజిట్లు, వారాంత సమీక్షల ద్వారా నిరంతర పర్యవేక్షణతో ఈ ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సురక్షిత ప్రయా ణాన్ని అందిస్తాయని కమిషనర్ పేర్కొన్నారు.

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

హైదరాబాద్ ఏప్రిల్ 15, ప్రభాతవార్త : టిజిఎస్ఆర్‌టిసి ఉద్యోగుల సమ్మె నిర్ణయంపై తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని బుధవారం టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్‌కు ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి, ఆర్‌డి. చంద్రశేఖర్ ఆర్‌టిసికి సంబంధించిన ఐఎన్‌టియుసి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ఆర్‌టిసి జెఎసి నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మొగుళ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆర్ టి సి ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు కార్మికులలో ఉన్న అసంతృప్తిని తొలగించి, పారిశ్రామిక శాంతిని నెలకొల్పాలన్నారు. ముఖ్యంగా ఆర్ టి సి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసి, అపాయింటెడ్ డేట్ ప్రకటించడంతో పాటు 2021, 2025 వేతన సవరణలను వెంటనే అమలుపర్చాలని కోరారు. అలాగే ఆర్ టి సి లోని కార్మిక సంఘాలను పునరుద్ధరించి, యూనియన్ ఎన్నికలను వెంటనే జరిపించాలని సూచించారు. తార్నాక హాస్పిటల్ ఉద్యోగులకు నాణ్యమైన వైద్య సదుపాయాన్ని అందించడంతో పాటు ఉద్యోగుల తల్లిదండ్రులను కూడా రిఫరల్ హాస్పిటల్ పంపి వైద్య సదుపాయం కల్పించాలని మొగుళ్ల రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అశ్వద్ధామరెడ్డి(టిఎంయు), జక్కుల మల్లేశం గౌడ్(ఎస్ డబ్లు యు, ఐ ఎన్ టి యు సి), కె.హనుమంతు ముదిరాజ్(టి జె ఎం యు), ఎం.నరేందర్ (ఎన్ ఎం యు), ఎ.వెంకటేశ్వర్లు(బి ఆర్ టి యు), పి.హరికిషన్(ఎస్ టి ఎం యు), వై.స్వామికుమార్(బి ఎం ఎస్) తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ మీ సేవా కేంద్రంలో ఎసిబి సోదాలు



అల్వాల్ మీ సేవా కేంద్రంలో ఎసిబి తనిఖీలు చేస్తున్న దృశ్యం

అల్వాల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: అల్వాల్ మీ సేవా కేంద్రంలో బుధవారం ఎసిబి సోదాలు జరిగాయి. మీ సేవా ద్వారా ప్రభుత్వ పత్రాలు జారీలో అవకతవకలకు సంబంధించిన సమాచారంతో ఎసిబి రంగంలోకి దిగింది. సోదాలులో బాగంగా మీ సేవా కేంద్రం పక్కనే ఉన్న శ్రీదేవి జిరాక్స్ సెంటర్‌లో అధికారులు సంతకాలుతో పేర్లు లేకుండా ఖాళీగా ఉన్న సర్టిఫికెట్లు దొరకడం విశేషం. ఆదాయ, కుల ధృవీకరణ సర్టిఫికెట్లుతో పాటుగా అడ్వకేట్ సంతకాలుతో ఖాళీ అఫిడవిట్లు ఉన్నాయి. ఫిల్ ఇన్ ద బ్లాంక్స్ మాదిరి పల్లీలు, బఠానీలుగా సర్టిఫికెట్లు అమ్ముతున్నారా అనే అనుమానం రాకపోదు. ఒరిజనల్ సర్టిఫికెట్లా లేక ఫోర్జరీవా అనే కోణంలో అల్వాల్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఎసిబి రంగారెడ్డి జోన్ డిఎస్‌పి ఆనంద్ బాబు నేతృత్వంలో బృందం మీ సేవా కేంద్రంలో సోదాలు జరిపారు. జిహెచ్ఎంసి, మీ సేవా కేంద్రంలో పని చేస్తున్న వారికి ఉన్న లింకులుపై ఆరా తీసారు. ఖాళీ సర్టిఫికెట్లు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో జిహెచ్ఎంసి, మీ సేవ, దళారీ వ్యవస్థ త్రిముఖ పాత్ర వహించినట్లు స్పష్టంగా అర్థం అవుతోంది. సోదాలు సందర్భంగా పౌరులను ఎసిబి విచారణ చేయగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే విషయం బయట పడింది. ప్రభుత్వ సేవలకు సంబంధించిన ధరఖాస్తులను మీ సేవా కేంద్రం ద్వారా ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ధరఖాస్తు తరువాత సంబంధిత శాఖలకు వాటిని పంపిస్తారు. క్షేత్ర స్థాయిలో పరిశీలనను ఆయా ప్రభుత్వ విభాగాలు చేయాలనే నిబంధన ఉంది. నియమ నిబంధనలు సక్రమంగా ఉన్నాయా లేవా అని చూసుకుని ప్రభుత్వ విభాగాలు వాటిని ఆన్‌లైన్ ద్వారా క్లియర్ చేయడం జరుగుతుంది. అనంతరం మీసేవా ద్వారానే సర్టిఫికెట్లు జారీ అవుతాయి. మీ సేవా కేంద్రంలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, ప్రభుత్వ సిబ్బందితో కలిసి దళారులు ద్వారా పౌర సేవ పత్రాలు జారీలో అవినీతికి పాల్పడుతున్నారనేది ప్రధాన ఆరోపణగా ఉంది. సోదాలులో బాగంగా తమ దృష్టికి వచ్చిన అంశాలుపై దర్యాప్తు చేయడం జరుగుతుందని డిఎస్‌పి ఆనంద్ బాబు స్పష్టం చేశారు. జిరాక్స్ సెంటర్‌లోకి ప్రభుత్వ పరంగా జారీ చేసే సర్టిఫికెట్లు పేర్లు లేకుండా అధికారులు సంతకాలుతో ఎలా చేరాయనేది విచారణలో తేలాల్సి ఉంది. పెద్ద నెట్‌వర్క్ పని చేస్తుందనేది విస్పష్టం. సర్టిఫికెట్లు అధికారికంగా జారీ కాకుండానే ముందుగానే అధికారులు సంతకాలు చేసి జిరాక్స్ సెంటర్‌లో ఉంచడం చర్చాంశనీయంగా మారింది. సర్టిఫికెట్లు విషయంలో లోతుగా దర్యాప్తు చేయాల్సిన నేపథ్యంలో ఎసిబి అధికారులు అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సర్టిఫికెట్లును స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిరాక్స్ సెంటర్‌లోకి సర్టిఫికెట్లు చేరడం ఇక్కడ ప్రధాన అంశంగా మారింది. జిహెచ్ఎంసి రెవెన్యూ విభాగం సిబ్బంది చేతి వాటంగా దీనిని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ఎసిబి సోదాలు ఎవరి మెడకు చుట్టుకోనున్నాయనే భయం జిహెచ్ఎంసి వర్గాలులో కనపడుతోంది.

ట్రాఫిక్, రహదారి భద్రతా నియమాలపై అవగాహన

విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలను వివరిస్తున్న ఇన్‌స్పెక్టర్ దాసు

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : ట్రాఫిక్, రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.దాసు కోరారు. అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం చాంద్రాయణగుట్ట, సీఆర్‌పీఎఫ్ కేంద్రీయ విద్యాలయం విద్యార్థులకు ట్రాఫిక్ ఉల్లంఘనలు, రహదారి భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలను వివరించి అవి ఖచ్చితంగా పాటించేలా విద్యార్థులు కృషి చేయాలన్నారు. వేగం కన్నా ప్రాణం ముఖ్యమని, నిధానమే ప్రధానమని, అపసవ్య దిశ డ్రైవింగ్ ప్రమాదకరమని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మైనర్లు వాహనాలు నడపకూడదని, సెల్‌ఫోన్లో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహిస్తూ పలు అంశాలను పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్లకార్డులు ఆకట్టుకున్నాయి. అనంతరం చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ ఏసీపీ చంద్రకుమార్‌తో కలిసి అల్‌జుబైల్ కాలనీ ఫలక్‌నుమా బ్రిడ్జి వద్ద హెల్మెట్ ధరించని వాహనదారులకు హెల్మెట్లను అందజేశారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం బోధన, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా ఎదగాలి

: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

ఇందిరా మహిళా శక్తి టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

అల్వాల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: స్వయం సహాయక సంఘాలు ఆర్థిక ఎదుగుదలకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం లయోలా కళాశాల సమీపంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, అల్వాల్ సర్కిల్ ఆధ్వర్యంలో శివాత్మక మహిళ పొదుపు సంఘం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి టిఫిన్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. మహిళా సంఘాలకు సంబంధించి సమస్యలు తన దృష్టికి తేవాలని పరిష్కారం చూపుతానని మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ డిసి భోగేశ్వర్, ప్రాజెక్టు అధికారి సుధాకర్ బిఆర్ఎస్ నేతలు పరమేష్, శరణగిరి, సురేష్, లక్ష్మణ్ యాదవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : అల్వాల్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్

అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

అల్వాల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: అరైవ్ అలైవ్ ద్వారా ప్రధానంగా విద్యార్థులలో ట్రాఫిక్ నియమ నిబంధనలుపై అవగాహన కల్పిస్తున్నామని అల్వాల్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ తెలిపారు. బుధవారం ఓల్డ్ అల్వాల్ ఉన్నత పాఠశాల విద్యార్థులుతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారిణి లావణ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. రోడ్డు ప్రమాదాలు నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలుపై చిన్న తనం నుంచి అవగాహన అవసరమని ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ పాటించడం ద్వారా ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు రాఘవేంద్ర రెడ్డి, కిషోర్, ఎంఇఒ మురళీక్రిష్ణ మూర్తి ఇతరులు పాల్గొన్నారు.

నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ నేతల పుష్పాంజలి

లాల్‌దర్వాజా మోడ్ వద్ద నెహ్రూ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : లాల్‌దర్వాజా మోడ్ వద్ద 1964లో ఏర్పాటు చేసిన పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహ పునరాభివృద్ధి పనులు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం చార్మినార్, బహదూర్‌పురా నియోజక వర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌లు ముజీబుల్లా, పులిపాటి రాజేష్‌లు ఆ పార్టీ నేతలతో కలిసి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. పండిత్ జవహర్ లాల్ నెహ్రూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎనలేని సేవలందించారన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కార్యదర్శి కె.శ్యామ్‌రావు ముదిరాజ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఈఈ షేక్ సలావుద్దీన్ సహకారంతో విగ్రహానికి కలరింగ్, ఐరన్ జాలి, డోర్, నిచ్చెన, అండర్ ఫ్లోరింగ్ వర్క్, పిట్ట గోడ నిర్మించినట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులకు సహకరించిన ఈఈ సలావుద్దీన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి బి.వెంకటేష్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. శ్రీకాంత్, బి బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్, నేతలు ముత్యం యాదవ్, రాజ్ నారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్ష



సత్యాగ్రహ దీక్షలో పాల్గొని సంఘీభావం తెలుపుతున్న విజయరెడ్డి

ఖైరతాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త): భారత రైతులకు నష్టం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను నిరసిస్తూ జాతీయ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్ష నాలుగో రోజు కొనసాగింది. రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి చేపట్టిన ఈ దీక్షకు పలువురు నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ పి. విజయ రెడ్డి బుధవారం పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే సరైన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల చంద్రశేఖర్, గౌని సంతోష్ గౌడ్, నాగేష్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్చరణ్ రెడ్డి, జాతీయ ప్రతినిధి రాని రాథోడ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ సంతోష్, విష్ణు, ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు శివ, రాజేంద్రనగర్ ఉపాధ్యక్షుడు చందు యాదవ్, కిరణ్, శ్రీనివాస్, భరత్ హాజరయ్యారు.

మిషన్‌భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి : ఐఎన్‌టియూసీ

మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఐఎన్‌టియూసీ నేతలు

ముషీరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: తెలంగాణ గ్రామీన తాగునీటి సరఫరా పథకం అయిన మిషన్ భగీరథలో పనిచేస్తున్న 16వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఐఎన్‌టియైసీ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు మెగుళ్ల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ యూనియన్ అధ్యక్షులు తాలరి రాములు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు వారు బుధవారం టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలసి వినతి పత్రం అందచేశారు. తెలంగాణ ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రభుత్వం గుర్తించటంతో పాటు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికులకు ప్రభుత్వం సకాలంలో వేతనాలు అందించేలా చొరవ తీసుకోవాలని వారు కోరారు. మిషన్ భగీరథలో పనిచేస్తున్న వారికి అరకొర వేతనాలు చెల్లిస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా రానున్న ఔట్ సోర్సింగ్ కార్పోరేషన్ ద్వారానే వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు దయాకర్‌గౌడ్, ఉపాధ్యక్షులు టి.చంద్రశేఖర్, తుదల వీరస్వామి, ప్రధాన కార్యదర్శి పి.సతీష్, దుర్గాప్రసాద్, బాలకృష్ణ, వల్లా మధుసూదన్‌రెడ్డి, షేక్‌ఖాజా తదితరులు పాల్గొన్నారు.

మీరు పెట్టుకోండి.. మీ తల్లిదండ్రులకు తెలియజెప్పండి

- అరైవ్-అలైవ్ కార్యక్రమంలో ట్రాఫిక్ సంయుక్త కమిషనర్ జోయల్ డేవిస్

చిన్నారులకు హెల్మెట్లు పెడుతున్న సంయుక్త కమిషనర్ జోయల్ డేవిస్

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: హెల్మెట్ అనేది మీ తలనే కాదు.. మీ జీవితాన్ని కాపడుతుంది.. అందుకే.. వాహనంపై వెళ్లేటప్పుడు మీరే కాకుండా వాహనం నడిపే మీ తల్లిదండ్రులకు ఈ హెల్మెట్‌ను ధరించాలని చెప్పాలని చిన్నారులకు నగర ట్రాఫిక్ సంయుక్త కమిషనర్ జోయల్ డేవిస్ సూచించారు. బంజారాహిల్స్‌లోని కేబీఆర్ ఉద్యానవన కూడలిలో బుధవారం ఆయన అదనపు డీసీపీ వేణుగోపాల్‌రెడ్డి, జుబ్లీహిల్స్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్, బంజారాహిల్స్ ఏసీపీ సామల వెంకటరెడ్డిలతో కలిసి అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్‌కు సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా రోడ్డుపై తమ తల్లిదండ్రులతో కలిసి వెళ్తున్న చిన్నారులకు ఉచితంగా హెల్మెట్లను అందజేశారు. వాహనం నడిపే తల్లిదండ్రులు ఎవరైనా ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని గట్టిగా చెప్పాలని చిన్నారులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దని, రాంగ్ డైరక్షన్‌లో వెళ్లవద్దని సూచించారు. ఇది వారికి ప్రమాదమే కాకుండా ఎదుటి వాహణదారులకు ప్రమాదమని సూచించారు. కార్యక్రమంలో బంజారాహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కోరని సునీల్, ఎస్సై గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మే 5న హైదరాబాద్‌లో ఆటో, ప్రైవేట్ రవాణా డ్రైవర్ల మహాధర్నా

ప్రసంగిస్తున్న భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి

చిక్కడపల్లి ఏప్రిల్ 15 (ప్రభాతవార్త) : రాష్ట్రంలోని ఆటో, క్యాబ్, ప్రైవేట్ రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మే 5వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ మహాధర్నా నిర్వహించనున్నట్లు భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ (తెలంగాణ) ప్రకటించింది. బుధవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి మాట్లాడారు. ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల కోసం తక్షణమే ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి, గతంలో హామీ ఇచ్చిన విధంగా ఏటా రూ. 12,000/ ఆర్థిక సాయాన్ని తక్షణమే అమలు చేయాలి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఓలా, ఉబర్, రాపిడో బైక్ ట్యాక్సీలను పూర్తిగా నిషేధించాలి, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ నగరాల్లో ట్రాన్స్‌పోర్ట్ నగర్‌లు నిర్మించాలి, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు మరియు విమానాశ్రయాల్లో ఆటోలు, ట్యాక్సీలకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలి, జాతీయ రహదారుల వెంట డ్రైవర్ల విశ్రాంతి కోసం మరుగుదొడ్లు, మంచినీరు, సబ్సిడీ క్యాంటీన్లతో కూడిన విశ్రాంతి గృహాలు నిర్మించాలి, ప్రతి డ్రైవర్‌కు ప్రమాద బీమా, సహజ బీమా మరియు ఆరోగ్య బీమా కల్పించాలి, సొంత ఇల్లు లేని డ్రైవర్లకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలి. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని సంఘం నేతలు విమర్శించారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతిన్నదని, దీనికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు మండిపడ్డారు. ట్రాఫిక్ పోలీసులు భారీగా చలాన్లు విధిస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. తౌహన్ కమిటీ భూములను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా, వాటిని వాహనాల పార్కింగ్ స్థలాలుగా ఉపయోగించాలని వారు డిమాండ్ చేశారు. మే 5న మహాధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రవాణా రంగ కార్మికులు, డ్రైవర్లు తమ వాహనాలను బంద్ చేసి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ ఉపాధ్యక్షులు నంద కిషోర్, కార్యదర్శి యండి హబీబ్, ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పెంటయ్య గౌడ్, వజ్ర లింగం, శంకర్, శివకుమార్, మహా సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీధర్, అఖిల భారత మహిళా ప్రభారి శ్రీమతి మీనా తదితరులు పాల్గొన్నారు..

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో చిక్కారు.. హంగామా చేశారు..

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించి పట్టుబడ్డ ఒక వ్యక్తి, అక్కడికి వచ్చిన అతను కుమారుడు ట్రాఫిక్ పోలీసుల పట్ల నానా హంగామా సృష్టించిన సంఘటన పంజాగుట్ట ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. గ్రీన్‌లాండ్స్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో అటుగా వచ్చిన ఒక వాహనదారుడైన శశికిరణ్ నిలిపి ట్రాఫిక్ ఎస్సై జబీన్ పరీక్షించగా అతనికి రక్తంలో మద్యం మోతాదు శాతం 39గా వచ్చింది. దీంతో వాదనకు దిగిన వాహనదారుడు మరోసారి పరీక్ష చేయాలంటూ పట్టుబట్టాడు. మరోసారి పరీక్షించగా అంతే శాతం వచ్చింది. అదే సమయంలో అక్కడికి చేరుకున్న అతని కుమారుడు సుమిత్ పోలీసులతో అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా గొడవకు దిగి విధులను అడ్డుకున్నాడు. తండ్రీ కుమారులు ఇద్దరు పోలీసు విధులను అడ్డుకొని, వాహనం స్వాధీనం చేసుకోకుండా అడ్డుకొని నానా హంగామా సృష్టించడమే కాకుండా తప్పించుకొనేందుకు ప్రయత్నించారు. ఈ సంఘటనపై ట్రాఫిక్ పోలీసులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో నాల్గో అంతస్తు నుంచి పడి మృతి

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మద్యం మత్తులో ఉన్న ఒక వ్యక్తి మూత్రవిసర్జనకు వెళ్లి నాల్గో అంతస్తు మీది నుంచి ప్రమాదావశాత్తు కింద పడి మృతిచెందిన సంఘటన బంజారాహిల్స్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బోయిని యాదగిరి(48) అనే వ్యక్తి బంజారాహిల్స్ రోడ్ నంబరు 14లోని నందినగర్‌లోని ఒక భవనం మూడో అంతస్థులో నివసిస్తున్నాడు. అతని లక్ష్మి చేపలు అమ్మగా వచ్చే డబ్బుతో మంగళవారం రాత్రి మద్యం సేవించాడు. నాల్గో అంతస్థులో ఉన్న టెర్రస్‌పై నిద్రించడానికి వెళ్లిన యాదగిరి రాత్రి 11 గంటల ప్రాంతంలో మూత్రవిసర్జన చేయడానికి భవనం చివరికి వెళ్లాడు. పిట్టగోడ పక్కన నిలబడి మూత్రవిసర్జన చేస్తుండగా ప్రమాదావశాత్తు ఒక్కసారిగా తుల్లి నాల్గో అంతస్థు నుంచి జారి కింద పడిపోయాడు. దీంతో అతను అక్కడిక్కడే మృతిచెందాడు. ఆయనకు ఇద్దరు పిల్లలు ఉండగా ఇటీవలే ఒక అమ్మాయికి నిశ్చితార్థం జరిగింది. యాదగిరి మృతిపై కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కను కొడుతుంటే అడ్డుకున్నాడని దాడి

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: కుక్కను కొడుతున్న వ్యక్తిని వారించడానికి వెళ్లిన ఒక వాచ్‌మెన్‌పై అగంతకుడు దాడి చేసిన సంఘటన బంజారాహిల్స్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 12లోని ఎమ్మెల్యే కాలనీలో ఒక ఆపార్ట్‌మెంట్ వద్ద రవి అనే వ్యక్తి కాలపదారుగా పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి అపార్ట్‌మెంట్ ముందున్న వీధి కుక్కను ఒక అగంతకుడు కర్రతో కొడుతున్నాడు. ఇది గమనించిన రవి అడ్డుకొ నేందుకు వెళ్లాడు. దీంతో కోపగించుకున్న అగంతకుడు అదే కర్రతో రవిపై దాడి చేసి అక్కడి నుంచి పరార య్యాడు. దీంతో రవి తలకు నాలుగు కుట్లు పడ్డాయి. బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీఉసలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

భక్తిప్రపత్తులతో హరిహర పుత్రుని జన్మదినోత్సవం

కేశవగిరిపై అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహిస్తున్న భక్తులు

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : హరిహర పుత్రుడు శ్రీ అయ్యప్పస్వామి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి పాతబస్తీ చాంద్రాయణగుట్ట కేశవగిరిపై గల శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానంలో స్వామి పడిపూజను భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. గురుస్వాములు సత్యనారాయణ, శేఖర్, బాల్‌రాజ్, బాలాజీ, పవన్, రాహుల్‌లు అయ్యప్పస్వామికి అభిషేకం, అలంకరణ, హారతి పూజలు నిర్వహించారు. సమీప భక్తులతో కలిసి స్వామి భజనలు చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా కందికల్‌గేట్ శ్రీ చిత్రగుప్త దేవాలయం ఆవరణలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో, గౌలిపురా శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో సైతం హరిహర తనయుడికి ఆలయ అర్చకస్వాములు విశేష పూజలు నిర్వహించారు. స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అయ్యప్పస్వామిని దర్శించుకొని పూజించారు. నిర్వాహకులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు.

భక్తి, సాహిత్యం మేళవింపే వాయుపుత్ర శతకం

చిక్కడపల్లి, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త) : సాహిత్యం ద్వారా భక్తిని చాటిచెప్పడమే కాకుండా, సామాజిక అంశాలను స్పృశించడం అభినందనీయమని గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అన్నారు. ప్రముఖ జర్నలిస్ట్ హాస్యావధాని శంకర నారాయణ రచించిన వాయు పుత్ర శతకం ఆవిష్కరణ సభ శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో భాషా సాంస్కృతిక సౌజన్యం తో జరిగింది ముఖ్య అతిథిగా గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి పాల్గొని సంపుటి ఆవిష్కరణ చేసి మాట్లాడారు శంకర నారాయణ శతక పద్య రచనా విశారదుడు అన్నారు నలభై ఐదు శతకాలు ఆయన రాయగా వాటిలో నలభై శతకాలు వివిధ దేవతలపై రాసినవి అని అభినందించారు శంకర నారాయణ సంపుటిని లాంఛనం గా శ్రీరస్తు సాంస్కృతిక సంస్థ కార్యదర్శి కవి కె వి రమణ రెడ్డి అంకితం ఇచ్చారు రమణా రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ జర్నలిస్ట్ శంకర నారాయణ తన శత క సంపుటి అంకితం కు తనను ఎంచుకోవటం సంతోషం గా ఉంది అన్నారు శంకర నారాయణ మాట్లాడుతూ రమణా రెడ్డి స్వగ్రామం తిప్పాయ పాలెం లో వెలిసిన ఆంజనేయుడు గాన సభలో కొలువైన భారీ ఎత్తున నిలిచిన వాయు పుత్రుని విగ్రహం తన రచనకు స్ఫూర్తి అని తెలిపారు వేదికపై గాయకుడు రామ కుమార్ పాల్గొన్నారు.

వాహనదారులు సురక్షితంగా ఇంటికి చేరుకోవాలి

అత్తాపూర్ ఏప్రిల్ 15,ప్రభాతవార్త : వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రాణాలతో ఇంటికి చేరుకోవాలని పలువురు అధికారులు పేర్కొన్నారు. అరైవ్ అలైవ్" ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ రాజు ఆధ్వర్యంలో శివరాంపల్లి జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ,అరంఘర్ చౌరస్తాలో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులతో కలిసి వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం పలువురు వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు మాట్లాడుతూ... వాహనదారులు గమ్యం చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకోకూడదని సురక్షితంగా ప్రాణాలతో ఇంటికి చేరుకోవాలని సూచించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు వివిధ అంశాలపై డ్రైవర్లు, విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఒక్క క్షణం అజాగ్రత్త జీవితాంతం తీరని నష్టాన్ని మిగిలిస్తుందని హెచ్చరించారు. వాహనదారులు వేగపరిమితిని పాటించాలని ,మొబైల్ ఫోన్లు వాడుతూ డ్రైవింగ్ చేయవద్దని అదేవిధంగా తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని , వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలన్నారు. రూల్స్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎడిసిపి రామదాస్ తేజావత్, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ సిహెచ్ రాజు, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఆర్ఐ గణేష్ , రాజేంద్రనగర్ సిఐ ముత్తు యాదవ్, అత్తాపూర్ సిఐ నాగేశ్వర్ రావు, కొండాపూర్ ఎంవిఐ మనోజ్, శివరాంపల్లి జిహెచ్ఎం, జడ్పిహెచ్ఎస్ శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేకి కాంగ్రెస్ సర్కారుకు గుణపాఠం తప్పదు

- మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ్ల

నార్సింగి డిఇ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతుగా కూర్చున్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం.

నార్సింగి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : కార్మిక వ్యతిరేకి కాంగ్రెస్ సర్కారుకు వచ్చే గ్రేటర్ ఎన్నికల నుంచే గుణపాఠం తప్పదని మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ్ల పేర్కొన్నారు. బుధవారం నార్సింగిలోని టిజిఎస్‌పిడిసిఎల్ డిఈ కార్యాలయం వద్ద గత 8.రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలుపుతూ నల్లబట్టలు ధరించి సమ్మెలో కూర్చున్నారు. అనంతరం సీతారాం ధూళిపాళ్ల మాట్లాడుతూ రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృద్ధులు, మహిళలు ఇలా అన్ని రంగాల వారిని కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలు, 420. హామీలను తుంగలో తొక్కారని, ప్రజలకు మీరిచ్చిన హామీలను అమలు చేయాలని బిఆర్ఎస్ ప్రశ్నిస్తుంటే కాంగ్రెస్ సర్కారు తోకముడుస్తున్నారన్నారు. మూడేళ్ల నుంచి విద్యుత్ శాఖలో పని చేస్తున్న చాలా మంది కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం, ప్రమాద భీమాలను తొలగించడం, వారిపై ఎస్మాను ప్రయోగించడం దారుణమైన చర్యలన్నారు. విద్యుత్ శాఖలో పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న కార్మికులకు ఎందుకు సమాన వేతనాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కార్మికుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖలో పని చేస్తున్న కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ గత 8.రోజులుగా నిరవధిక దీక్షలు చేస్తున్నా సర్కారులోని పెద్దలు ఒక్కరన్నా స్పందించకపోవడం దారుణమన్నారు. ఇకనైనా ప్రభుత్వం దిగి వచ్చి కార్మికులతో అర్థవంతమైన చర్చలు చేయాలని, వెంటనే ఎస్మాను ఎత్తివేసి, ప్రమాదభీమాను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ధన్‌రాజ్, నరేందర్, శ్రీకాంత్, కిరణ్, ఆరిఫ్, శ్రీధర్, సుమ నళిని, దేవిప్రియ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అండగా 'ఎడ్‌టాకీస్ '

- ఏఐప్లాట్‌ఫాంను ప్రారంభించిన రామ్ అల్లాడి

ఎడ్‌టాకీస్ ఏఐప్లాట్‌ఫాంను ప్రారంభిస్తున్న రామ్ అల్లాడి

హైదరాబాద్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: భారతీయ విద్యా వ్యవస్థలో కృత్రిమ మేధ (ఏఐ) విప్లవాత్మక మార్పులకు నాంది పలకబోతోంది. అమెరికాకు చెందిన ప్రముఖ ఏఐ ఆధారిత ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫార ఎడ్‌టాకీస్ భారతీయ పాఠశాలలు మరియు ఉపాధ్యాయుల కోసం తన వినూత్న సేవలను విస్తరించింది. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంస్థ వ్యవస్థాపకుడు రామ్ అల్లాడి ఈ వివరాలను వెల్లడించారు. ఉపాధ్యాయుల స్థానాన్ని భర్తీ చేయడం కాకుండా, వారి బోధనా సామర్థ్యాన్ని రెట్టింపు చేయడమే తమ ఏఐ ప్లాట్‌ఫాం ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. డిజిటల్ లెర్నింగ్‌లో హెచ్చుతగ్గులు గడిచిన ఆరేళ్లలో భారతదేశంలో డిజిటల్ అభ్యాసం గణనీయమైన మార్పులకు లోనైందని విశ్లేషించారు. 2020 కంటే ముందు దేశంలో డిజిటల్ విద్యా వినియోగం కేవలం 20 శాతానికే పరిమితమై ఉండేదని, అది కూడా ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లోని ప్రైవేటు పాఠశాలల్లోనే కనిపించేదని గుర్తుచేశారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఇది ఒక్కసారిగా 70 శాతానికి చేరుకోగా, ప్రస్తుతం 55 శాతం వద్ద స్థిరపడిందన్నారు. అయితే, పట్టణ ప్రాంతాల్లో 7085 శాతం మంది డిజిటల్ విద్యను పొందుతుండగా, గ్రామీణ భారతంలో ఇది కేవలం 3045 శాతంగానే ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. సరైన ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడం, స్మార్ట్‌ఫోన్ల కొరత డిజిటల్ అవగాహనలోపమే ఇందుకు ప్రధాన కారణాలని ఆయన వివరించారు.

త్యాగరాయ గానసభలో సమాజ దర్పణం పుస్తకావిష్కరణ

చిక్కడపల్లి, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త) : చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఈ నెల 26 న ఆదివారం శ్రీద్యుతి మ్యూజికల్ అకాడమీ ఇషాన్ ఫౌండేషన్ మరియు విజయ్ క్రియేషన్స్ సాంస్కృతిక సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేతలు, ప్రముఖ గాయని గాయకులు పేరి నాగేశ్వర్ రావు, పేరి విజయ లక్ష్మి వివరించారు. పేరి నాగేశ్వర్ రావు, పేరి విజయలక్ష్మి స్వర సారధ్యంలో సినీ సంగీత విభావరి ఉంటుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయనీ గాయకులు కాత్యాయిని దేశ్ పాండే, ప్రసన్న, సౌమ్య, దీన, నీరజ, శ్రీముఖి తదితరులు గానం చేస్తారు. కార్యక్రమంలో పేరి నాగేశ్వర్ రావు రచించిన "సమాజ దర్పణం" ద్వితీయ విభాగం పుస్తకాన్ని ముఖ్య అతిథిగా ప్రముఖ గజల్ కళాకారులు గజల్ శ్రీనివాస్ హాజరై ఆవిష్కరిస్తారు. అతిథులుగా గానసభ అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్ధన మూర్తి, పేరి కామేశ్వరరావు, కందాల శ్రీనివాస్, ఐతాచారి మూర్తి, ఎ.బి. రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొంటారు.

పారిశుధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులు పంపిణీ



పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం అరవింద్ కుమార్ యాదవ్ తదితరులు

చిక్కడపల్లి ఏప్రిల్ 15 (ప్రభాతవార్త) : సికింద్రాబాద్ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి గుండు జగదీష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం అరవింద్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి. పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణి చేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. శీలం సత్యనారాయణ. గుండు జయేందర్ బాబు. గుర్రం శంకర్. అభిషేక్ కెనడి. బద్దమోహన్ రెడ్డి. యాదగిరి గౌడ్. బాబురావు. మర్రిశెట్టి నర్సింగ్ రావు. అస్లాం. గడ్డం రాజేష్. రాము. శ్రీనివాస్. సురేష్ యాదవ్ భాస్కర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

పెట్టీ కేసులో ముగ్గురికి జైలు

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : అనుమానాస్పదస్థితిలో తచ్చాడుతున్న ముగ్గురు వ్యక్తులకు కోర్టు రెండు రోజుల చొప్పున జైలుశిక్ష విధించింది. చాంద్రాయణగుట్ట ఇన్‌స్పెక్టర్ గోపి కథనం ప్రకారం... కంచన్‌బాగ్ నివాసి, సెల్స్‌మెన్ షేక్ కలీమ్ (28), మైలార్‌దేవ్‌పల్లి నివాసి సెల్స్‌మెన్ సయ్యద్ షానవాజ్ (19), బండ్లగూడ నివాసి, ఆటో డ్రైవర్ మహ్మద్ రఫీ (46)లు బస్తీలలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్నారు. గమనించిన పెట్రోలింగ్ పోలీసులు వారిని ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. ముగ్గురిని స్టేషన్‌కు తరలించి వారిపై ఈపెట్టీ కేసు నమోదు చేశారు. బుధవారం నాంపల్లిలోని 9వ ఎస్.ఎం.ఎం.కోర్టులో ప్రవేశపెట్టారు. కేసును విచారించిన మేజిస్ట్రేట్ ఒక్కొక్కరికి రెండు రోజుల చొప్పున జైలుశిక్ష విధించారు. నిందితులను పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఎస్ఐ వి.శ్రీనివాస్ రావు కేసును దర్యాప్తు చేసున్నారు.

కొడిగుడ్డు అడిగితే.. తలపై గరిటెతో కొట్టింది.

- ఆయాపై ఫిల్మ్‌నగర్ ఠాణాలో కేసు నమోదు

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు అడిగిన ఒక బాలుడిని ఆయా గరిటెతో తలపై కొట్టిన సంఘటన ఫిల్మ్‌నగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఫిల్మ్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాగంటి కాలనీకి చెందిన వర్షిత్(11) ఆరో తరగతి చదువుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం బోజన సమయంలో కోడిగుడ్డు పెట్టాలని వర్షిత్ భోజనం వడ్డిస్తున్న ఆయా బాలేశ్వరమ్మను కోరాడు. ఇష్టముంటే తిను.. లేదంటే వెళ్లిపో.. కోడిగుడ్డు లేదు.. ఏమి లేదు అంటూ సమాధానమిచ్చింది. బుధవారం మెనూ ప్రకారం కోడిగుడ్డు ఇవ్వాలి కదా అంటూ బాలుడు అడగడంతో కోపగించుకున్న ఆమె నన్నే ప్రశ్నిస్తావా..! అంటూ అక్కడే ఉన్న గరిటెతో వర్షిత్ తలపై బాదింది. బాలుడికి గాయలవ్వడంతో ఆసుపత్రికి తరలించారు. బాధిత బాలుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏడేళ్ల బాలికతో అసభ్య ప్రవర్తన

- నిందితుడిని అరెస్ట్ చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఏడేళ్ల బాలికకు ఐస్‌క్రీం ఆశ చూపి నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించిన ఒక నిందితుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. యూసుఫ్‌గూడ సమీపంలోని లక్ష్మీనర్సింహానగర్‌లో నివసించే జావిద్(35) పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. రహమత్‌నగర్ ప్రాంతానికి చెందిన తల్లిదండ్రులు తమ ఏడేళ్ల కుమార్తెను తీసుకొని ప్రతి రోజు పని కోసం లేబర్ అడ్డా వద్దకు వస్తుంటారు. ఈ క్రమంలోనే జావిద్‌తో వారికి పరిచయం ఏర్పడింది. బాలిక తల్లిదండ్రులు కూలి పనికి వెళ్లే సమయంలో మంగళవారం రాత్రి తమ చిన్నారిని జావిద్‌కు అప్పగించి వెళ్లారు. కాగా ఐస్‌క్రీమ్ తినిపిస్తానని బాలికను బైకుపై తీసుకెళ్లిన జావిద్ రోడ్ నంబరు 10లోని ఒక నిర్మానుష్య ప్రాంతంలో బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. విషయం ఎవరికి చెప్పవద్దంటూ బాలికను బెదిరించాడు. కాగా రాత్రి ఇంటికి వెళ్లిన బాలిక జరిగిన విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లింది. దీంతో బాలిక తల్లిదండ్రులు జూబ్లీహిల్స్ పోలీసులకు పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడైన జావిద్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఉద్యోగినిపై మేనేజర్ వేధింపులు

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఉద్యోగినిపై వేధింపులకు పాల్పడిన ఒక సంస్థ మేనేజర్‌పై పంజాగుట్ట ఠాణాలో కేసు నమోదైంది. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. అమీర్‌పేట ప్రాంతంలో ఉన్న ఒక కార్యాలయంలో ఒక యువతి(19) టెలీకాలర్‌గా పనిచేస్తుంది. అదే సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్న తిరువీధుల బాబురావు అలియాస్ చైనాబాబు ఈ నెల 11న ఆమెను ఇర్రుంమజిల్‌లోని పీవీఆర్ థియేటర్‌లో డెకాయిట్ సినిమాకు తీసుకెళ్లాడు. అనంతరం కార్యాలయానికి వచ్చిన తరువాత ఆమె సెల్‌ఫోన్ లాక్కోవడమే కాకుండా గదిలో నిర్భందించి బలవంతంగా ఆమెతో మద్యం తాగించాడు. అనంతరం ఆమెతో అనుచితంగా ప్రవర్తించాడు. అదే సమయంలో తన స్నేహితులు అక్కడికి రావడంతో వారి సాయంతో బయటపడింది. జరిగిన సంఘటనపై ఆమె పంజాగుట్ట పోలీసులకు పిర్యాదు చేయగా పోలీసులు తిరువీధుల బాబురావుపై సెక్షన్ 75, 123, 126, 127 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేటి యువత కుస్తీ పోటీలపై దృష్టి సారించాలి

కుస్తీపోటీలో గెలుపుపొందిన విజేత అర్యన్‌యాదవ్‌కు ప్రశంసా,పత్రాలతో సత్కరిస్తున్న మాజీ ఎంపి అంజన్న,మాజీ గ్రంథాలయ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్

గోషామహల్,ఏప్రిల్ 15(ప్రభాతవార్త): నేటి యువత,విద్యాతోపాటు కుస్తీ పోటిలపై ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు,మాజీ ఎంపి అంజన్ కుమార్‌యాదవ్ పేర్కొన్నారు.విక్టోరియాప్లే గ్రౌండ్‌లో హైదరాబాద్ జిల్లా అసోసియేషన్‌అండర్-17 మెన్ రెజ్లింగ్ పోటిలలో పాతబస్తీ పురానాపూల్ జైభవాని వ్యాయంశాలకు చెందిన ఐతన్ అర్యన్‌యాదవ్ తన ప్రత్యర్ధిపై విజయం సాధించి చాంపియ న్‌షిప్‌ను దక్కించుకున్నారు.అంజన్‌కుమార్‌యాదవ్ చేతుల మీదుగా ఐతన్ అర్యన్‌యాదవ్‌అవార్డును అందుకున్నారు. ఈసందర్బంగా అంజన్న మాట్లాడుతూ కుస్తీ పోటిలలో రాణించేందుకు యువత ఉత్సా హంగా ముందుకు వచ్చినప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారన్నారు.విద్యతోపాటు కుస్తీ రెజ్లింగ్ పోటిలపై దృష్టి సారించాలన్నారు.సమాజంలో మల్లయోధులకు ప్రత్యేక గౌరవం ఉందన్నారు.శారీరక దారుఢ్యంపైన దృష్టి సారించాలన్నారు.గడ్డం శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ..రెజ్లింగ్ పోటిలకు యువత నుంచి మంచి స్పందన లభించిందన్నారు.రాష్ట్ర స్థాయి కుస్తీపోటిల్లో అవకాశం వచ్చే రైజర్లకు తన వంతు సహాయ సహకారా లను అందిస్తానన్నారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

వెస్ట్ మారేడ్‌పల్లిలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట,ఏప్రిల్ 15 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బుధవారం మోండా డివిజన్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లిలో రూ.28 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. రోడ్లు,డ్రైనేజీ,మంచినీరు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాకూ నాయక్, మాజీ కార్పోరేటర్ కొంతం దీపిక, ఏఈలు వరుణ్ దేవ్,సందీప్,గణేష్ దేవాలయం చైర్మన్ ప్రభాకర్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నేతలు సంతోష్ యాదవ్, వైష్ణవి యాదవ్,బద్రి నాథ్ యాదవ్,నాగేశ్ యాదవ్, ధనలక్ష్మి, నందికంటి రవి,శేఖర్ ముదిరాజ్, శ్రీనాథ్,బాబురావ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జంపన



బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త: బోయిన్‌పల్లికి చెంది న ప్రముఖ సంఘ సేవకులు,లైన్స్‌క్లబ్ ప్రతినిధి ఎస్.వి. పృథ్వీనాథ్ ఆధ్వ ర్యంలో బుధవారం బోయిన్‌పల్లి బాపూ జీ నగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదా న కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ప్రారంభించారు. ముందుగా పృధ్వీనాథ్ కుటుంబ సభ్యు లు ఆలయంలో నప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అనీల్, సునీల్, అమృత, ప్రేమ్,అజిత్, సాయిబాబా యాదవ్, శ్రీకాంత్,రామారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను సన్మానించిన బిజెపి శ్రేణులు



కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త భారతీయ జనతా పార్టీ కేంద్రం పిలుపుమేరకు వారి వారి ప్రాంతాల పారిశుద్ధ కార్మికులను సన్మానించే కార్మికులలో భాగంగా బాలానగర్ డివిజన్ ఐడిపిఎల్ ఇంద్రానగర్ ప్రాంతంలోని పారిశుద్ధ కార్మికులను స్థానిక బిజెపి నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని వారిని ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు అతికారి మల్లేష్, ఆర్. సురేందర్, ఆంజనేయులు సాగర్ , కృష్ణ సాగర్, ఆర్. కుమార్ , రాజులు, బాలస్వామి పాల్గొన్నారు.

నందనవనం కాలనీలో నూతన శివాలయ దర్శనం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు



స్వామివారిని దర్శించుకుంటున్న రంగరాయ ప్రసాద్

నిజాంపేట్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త నిజాంపేట సర్కిల్ పరిధిలోని నందనవనం కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ మర్కత లింగం శివాలయాన్ని బుధవారం సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిజాంపేట సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల మధుసూదన్‌తో పాటు కాలనీ వాసులు మహేష్, కిషోర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు ట్రాఫిక్‌పై అరైవ్, అలైవ్ పేరుతో వినూత్న కార్యక్రమం

రాజీవ్‌గాంధీనగర్‌లోని ఇక్బాల్ ఉలుమ్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న అల్లాపూర్ సీఐ వెంకట్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ లింగయ్య.

యూసుఫ్‌గూడ ఏప్రిల్ 15 ప్రభాతవార్త : రహదారులపై భద్రత అవగాహన పెంచేందుకు చిన్నారుల ప్రాణాలను రక్షించేందుకు ట్రాఫిక్ పోలీసులు అరైవ్ అలైవ్ పేరుతో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ ఇక్బాల్ ఉలుమ్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన అరైల్, అలైవ్ కార్యక్రమంలో అల్లాపూర్ సీఐ వెంకట్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ లింగయ్యలు పాల్గొని విద్యార్థులకు ట్రాఫిక్ నియంత్రణపై పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు పరిసరాలను ఎప్పటికప్పుడు గమనించాలని రోడ్డుపై చిన్న పిల్లలు, వృద్ధులు, పాదాచారులను గమనిస్తూ వాహనాన్ని జాగ్రత్తగా నడపాలని అన్నారు. వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్ ఉపయోగించవద్దని తప్పనిసరిగా సీటు బెల్ట్, హెల్‌మెట్ ధరించటం వలన ప్రమాద సమయంలో తలకు భద్రతనిస్తూ మృత్యువు నుంచి కాపాడుకోవచ్చు అన్నారు. ద్విచక్ర వాహనాలపై వెనుక కూర్చొనే నాలుగు సంవత్సరాలపైబడిన పిల్లలు కూడా హెల్‌మెట్ ధరించాలన్నారు. కారులో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్‌తో పాటు అందురు ప్రయాణికులు సీటు బెల్ట్‌ను తప్పకుండా ధరించాలన్నారు. అదేవిధంగా వేగ పరిమితిని పాటించాలని సూచించారు. భారీ వాహనాల పక్క నుంచి జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. మద్యం సేవించి, నిద్రమత్తులో వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమన్నారు. విశ్రాంతి లేకుండా ఎక్కువ సేపు వాహనాన్ని నడపవద్దని ప్రతి రెండు గంటలకు ఒకసారి విరామం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మహ్మద్ అలీ, మాల్యానాయక్, పాఠశాల కరస్పాండెంట్ ఎమ్‌డీ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి

-ఇండియన్ అటానమస్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జాతీయ సమావేశంలో తీర్మానం

చిక్కడపల్లి ఏప్రిల్ 15 (ప్రభాతవార్త) : ప్రభుత్వ కార్యాలయాల్లో ఏళ్ల తరబడి కొనసాగుతున్న కాంట్రాక్టు విధానాన్ని తక్షణమే రద్దు చేసి, ఉద్యోగులందరికీ పాత పింఛను పథకాన్ని అమలు చేయాలని ఇండియన్ అటానమస్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ (లక్సర్) వేదికగా రెండు రోజుల పాటు జరిగిన ఫెడరేషన్ కేంద్ర కార్యవర్గ సమావేశాలు ముగిశాయి. ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు రాజేష్ మండ్లీ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. జనాభా ప్రాంతాల ప్రాతిపదికన నగర సంస్థల్లో కొత్త పోస్టులను సృష్టించి, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలి. మున్సిపల్, నగర పరిషత్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, ఇతర అలవెన్సులు మరియు ప్రయోజనాలను కల్పించాలి. కాంట్రాక్టు , అవుట్‌సోర్సింగ్ విధానాల వల్ల ఉద్యోగులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని, దీనిని పూర్తిగా రద్దు చేయాలని సభ నిర్ణయించింది. రిటైర్ అయిన ఉద్యోగులకు రావాల్సిన డిపాజిట్లను ఏకకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.ఈ సందర్భంగా అటానమస్ ఇన్చార్జ్ అరవింద్ మిశ్రా మాట్లాడుతూ.. ఫెడరేషన్ బలంగా లేని రాష్ట్రాల్లో పర్యటించి సంస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జీఈఎస్సీ ప్రధాన కార్యదర్శి ముఖేష్ సింగ్ మాట్లాడుతూ.. పాత పింఛను పథకం ,కొత్త పింఛను పథకం మధ్య ఉన్న వ్యత్యాసాలను వివరిస్తూ, ఉద్యోగుల భవిష్యత్తుకు ఓపీఎస్సే రక్ష అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి సురేష్ తివారీ, ఉత్తరాఖండ్ ప్రతినిధులు సుమిత్ సింఘాల్, టాంకర్ కౌశల్, లక్సర్ మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ముగింపు వేడికగా ఆర్ఎస్ఎస్ ప్రతినిధి రమేష్ చంద్ర మాట్లాడుతూ భారతీయ మజ్జూర్ సంఘ్ దేశ సేవలో అందిస్తున్న సేవలను కొనియాడారు. భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు అవసరం : ఎమ్మెల్యే

కంటోన్మెంట్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త: వేసవిలో బాటసారుల,ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో బుధవారం బోయిన్‌పల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బల్వంత్ రెడ్డి,శరత్,సదానంద్, కిరణ్, హరిక్రిష్ణ, మారుతీ గౌడ్, గోమతి,అబీద్,అమీర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఫిల్మ్‌నగర్‌లో సమస్యలను పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు

ఫిల్మ్‌నగర్‌లో స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి.

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 15, ప్రభాతవార్త: సమస్యలపై సమరం కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి బుధవారం ఫిల్మ్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఫిల్మ్‌నగర్‌లోని ఫిల్మ్‌నగర్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫేస్2, రోడ్ నంబరు 2 కాలనీ వాసులతో ఆయన మాట్లాడారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవనాలను అభివృద్ధి చేయాలని, వీధిదీపాలు లేకి ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆయా విభాగ అధికారుల దృష్టికి ఆయా సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఫిల్మ్‌నగర్ యువ నాయకులు వెంకీ ముదిరాజ్, నరసింహా, కట్ట లక్ష్మయ్య, ప్రకాశ్‌రెడ్డి, డాక్టర్ సాయి గొల్లపూడి, సురేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సింగర్ ఏర్పుల జగన్నాథంకు దళిత రత్న అవార్డు

నిర్వాహకులతో దళిత రత్నాఅవార్డును అందుకున్న ఏర్పుల జగన్నాథ్

బేగంబజార్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త: పాతబస్తీ పురానాపూల్ స్వామి వివేకనందనగర్ ప్రాంతానికిగాయకుడు(సింగర్) ఏర్పుల జగనాథం(రాజు)దళిత రత్నాఅవార్డు 2026ను అంబేద్కర్,జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల కమిటి అందచేశారు.ఈ సందర్బంగా అవార్డు గ్రహీత ఏర్పుల జగన్నాథం మాట్లాడుతూ దళిత రత్నా అవార్డు రావడం పట్ల సంతోషదాయకమన్నారు. మహానీయులైన జగ్జీవన్‌రామ్,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరిట దళిత అవార్డు పట్ల గుర్తింపుగా భావిస్తున్నట్లు చెప్పారు.దళిత కవులు,కళాకారులు,గాయకులను ఉత్సవాల కమిటి గుర్తించి దళిత రత్న అవార్డు ఇవ్వడం పట్ల ప్రభుత్వానికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బోయిన్‌పల్లి మార్కెట్ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి

రైతు కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు

కంటోన్మెంట్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త: తెలంగాణలో అతి పెద్ద మార్కెట్ యార్డుగా అవతరించిన బోయిన్‌పల్లి మార్కెట్‌లో రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు నిధులు విడుదల చేయాలని కోరుతూ మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు గౌడ్ బుధవారం రైతు కమీషన్ చైర్మన్ కోదండరెడ్డికి వినతిపత్రం అందజేసి బోయిన్‌పల్లి మార్కెట్‌లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు.

స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయండి

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 15, ప్రభాతవార్త: రాష్ట్రంలో దాదాపుగా నాలుగేళ్లుగా పదివేల కోట్ల ఉపకారవేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడదల చేయకపోవడంతో లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జీవన్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించాలని కోరారు. రాష్ట్రంలో దాదాపు 22.25లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ సాయం అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఓయూ విద్యార్థులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఉపకారవేతనలను, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను, ప్రొఫెసర్లను వెంటనే భర్తీ చేయాలని, నాణ్యమైన విద్యను అందించాలని లేదంటే సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమం చేపడుతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ వ్యవహారంపై వెంటనే స్పందించి విద్యార్థులను ఆదుకోవాలని ఆయన కోరారు.

హిందూ సమ్మేళనం గోడపత్రిక ఆవిష్కరణ

యూసుఫ్‌గూడ ఏప్రిల్ 15 ప్రభాతవార్త : హిందూ ధర్మ పరిరక్షణ ప్రచారం కోసం హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు లయన్ కెల్లా వెంకట్‌రావు తెలిపారు. హిందూ సమ్మేళనం గాయిత్రినగర్ శ్రీ వివేకానంద్‌నగర్, పర్వత్‌నగర్, తులసీనగర్, జ్యోతినగర్, లక్ష్మీనగర్ సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమాన్ని విజయవం తం చేయాల్సిందిగా కోరుతూ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అభయ హిందూ సేన ఫౌండర్ భగవద్గీత ప్రచారకులు శ్రీ రాధా మనోహర్ దాస్ పాల్గొంటారని అదేవిధంగా రిటైర్డ్ సూరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎన్‌వీ సాంబయ్య, న్యాయవాది తలసాని అశోక్‌రెడ్డి, జంద్యాల వెంకట పద్మజలు పాల్గొంటారని ఈ నెల 18వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఎస్‌బీఐ కాలనీ వాటర్ ట్యాంక్ దగ్గర నిర్వహించటం జరుగుతుందని అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద చిన్నారులకు హెల్మెట్ల పంపిణీ

హెల్మెట్లను పంపిణీ చేస్తున్న చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు

చిక్కడపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అండ్ అలైవ్ క్యాంపెయిన్‌లో భాగంగా బుధవారం చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద నిర్వహించిన చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డ్రైవ్ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారిని తనిఖీ చేశారు. తల్లిదండ్రులు హెల్మెట్ ధరించి, తమ వెంట ఉన్న చిన్న పిల్లలకు హెల్మెట్ లేని వాహనదారులను ఆపి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. పిల్లల భద్రత పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, ప్రమాదాల బారి నుండి వారిని కాపాడుకోవడానికి తప్పనిసరిగా హెల్మెట్ ధరింపజేయాలని అవగాహన కల్పించారు. అనంతరం, హెల్మెట్ లేని చిన్నారులకు పోలీసు శాఖ తరపున ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు యాదగిరి, లక్ష్మయ్య, జీహెచ్ఎంసీ డీ ఈ ఈ గీత, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు ప్రధాని పెద్దపీట

-రాష్ట్ర బిజెపి మహిళ నేత ఉమామహేశ్వరి రెడ్డి

అత్తాపూర్ ఏప్రిల్ 15,ప్రభాతవార్త : ప్రధాని నరేంద్రమోడీ మహిళలకు పెద్దపీట వేస్తున్నారని దశాబ్దాల నిరీక్షణకు ముగింపు చట్టసభల్లో మహిళలకు దక్కనుందని రాష్ట్ర బిజెపి మహిళ నేత ఉమామహేశ్వరి రెడ్డి పేర్కొన్నారు.లోకసభలో బిల్లు ప్రవేశపెట్టేనున్న సందర్భంగా అత్తాపూర్‌లోని ఆమె నివాసంలో బుధవారం మహిళలతో కలిసి బిజెపి మహిళ నేత ఉమామహేశ్వరి రెడ్డి ప్లకార్డు ప్రదర్శన చేశారు.అనంతరం నారీశక్తికి వందనం చట్టానికి అనుకూలంగా 966717333గల నెంబర్‌కు మిస్డ్‌కాల్ ఇస్తూ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు తెచ్చేందుకు అన్ని రాజకీయ పార్టీల మద్దతు అవసరమని మహిళలకు రాజకీయాలలో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ సుదీర్ఘ కాలంగా దేశవ్యాప్తంగా పోరాటం జరుగుతున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఎగువ దిగువ సభల్లో 2/3 మెజారిటీ తప్పనిసరిగా కావాలన్నారు అందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనలకు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీల నాయకుల సం పూర్ణ మద్దతుతో ఆమోదం పొందుతుందని విశ్వాసాన్ని వ్య క్తం చేశారు.కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

పదవులు అలంకారం కాకుండా నిరంతరం శ్రమించాలి

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కల్సిన అభిషేక్ అడపా.

బేగంపేట ఏప్రిల్ 15,ప్రభాతవార్త : పదవులు అలంకారం కాకుండా నిరంతరం పార్టీ పటిష్టతకోసం శ్రమించాలని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ సూచించారు.ఇటీవల సికింద్రాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన అభిషేక్ అడపా టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కల్సి కృతజ్ఞతలు తెలియజేసారు.తనకు డీసీసీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం పట్ల ధన్యవాదాలు తెలియజేసారు.తనపై ఎంతో నమ్మకం ఉంచి అప్పగించిన పదవికి న్యాయం చేస్తానని,తనపై పెట్టిన నమ్మకాన్ని బాధ్యతగా తీసుకుని ,అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకు సాగుతానని,పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి బలమని ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ అభిషేక్‌కు సూచించారు. మహేష్‌కుమార్ గౌడ్‌ను కల్సిన వారిలో అభిషేక్ తో పాటు డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హనీఫ్ ఖాన్, అల్తమాష్,తదితరులు ఉన్నారు.

కూకట్‌పల్లిలో ఆరైవ్ ఆలైవ్ అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరైవ్ ఆలైవ్ అవగాహన కార్యక్రమం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బుధవారం కూకట్‌పల్లి జెనెసిస్ స్కూల్‌లో కూకట్‌పల్లి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి అదనపు డీసీపీ సుదర్శన్ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన విధానంలో మార్పులు సరైన నిద్ర లేకపోవడం తొందరగా వెళ్లాలనే ఆలోచనల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మానవ ప్రాణం ఎంతో అమూల్యమైనదని దానిని కాపాడుకోవడం అలాగే తమపై ఆధారపడి ఉన్న కుటుంబాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు.స్టార్ట్ ఎర్లీ, గో స్లోలీ, రీచ్ సేఫ్లీ అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని సురక్షితంగా ప్రయాణం సాగించాలని సూచించారు.హెల్మెట్ ధరిస్తే జుట్టు రాలిపోతుందనే అపోహతో కొందరు హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్నారని, అయితే హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ప్రాణాలకే తీవ్రమైన ప్రమాదం పొంచి ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థులు, యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ తరహా అవగాహన కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెనెసిస్ స్కూల్ విద్యార్థులు, కూకట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కూకట్‌పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, పోలీసు అధికారులు, సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

సంజీవరెడ్డి నగర్‌లో దళితరత్న అవార్డు ప్రదానం



అవార్డు అందుకుంటున్న మునిరాతి రామక్రిష్ణ

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: సంజీవరెడ్డి నగర్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడ, అంబేద్కర్ నగర్‌కు చెందిన మునిరాతి రామక్రిష్ణకు దళిత సమాజానికి చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా బుధవారం దళితరత్న అవార్డును ప్రదానం చేశారు. ఆయన ఎన్నో సంవత్సరాలుగా ఎంఆర్పీఎస్ లో చురుకుగా పనిచేస్తూ దళిత వర్గాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారని కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రశంసించారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మునిరాతి రామక్రిష్ణ మాట్లాడుతూ, ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ గంటా సుదర్శన్ బాబు, రోజా రాణి, సునీల్, అశోక్, రవి, శివ, సాయి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

18న కార్వాన్ మార్కండేయ భవనంలో గరికిపాటి అమృత ప్రవచనాలు

కార్వాన్,ఏప్రిల్ 15(ప్రభాతవార్త) పద్మశాలీయులకు పుట్టినిల్లు అయిన కార్వాన్ లోని శ్రీ శివ మార్కండేయ స్వామి దేవాలయంలో 18వ తేది,శనివారం రోజున సా.6గం.లకు పద్మశ్రీ డా.శ్రీ గరికిపాటి నరసింహారావు గారిచే అమృత ప్రవచనములు వల్లించడం జరుగుతోందని శ్రీశివ మార్కండేయ స్వామి దేవాలయం ట్రస్ట్ పేర్కొంది.పరిసర ప్రాంత ప్రజలు సకాలంలో హాజరు కావలసిందిగా కోరుతూ శ్రీశివ మార్కండేయ స్వామి దేవాలయం ట్రస్ట్ స్వాగతం పలుకుతోందని కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు తుల్జా భవాని ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలు..

కార్వాన్,ఏప్రిల్ 15(ప్రభాతవార్త) కార్వాన్,భాంజేవాడి,మరాఠా బస్తీలో గల శ్రీతుల్జా భవాని మాతా మందిరము 18వ వార్షికోత్సవ వేడుకలు స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సర చైత్ర బహుళ చతుర్దశి,అమావాస్య తేది16న గురువారము రోజున ఘనంగా నిర్వహించడం జరుగుతోందని ఆలయ కమిటీ చైర్మన్ పరమేశ్వర రావు తాండేకర్,మహిళా అధ్యక్షురాలు శ్రీమతి గులాబ్ జాగ్ తాప్,అధ్యక్షులు ఆనంద్ రావు తాండేకర్ లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.. తుల్జా భవాని మందిరము 18వ వార్షికోత్సవ పూజా కార్యక్రమములు వివరిస్తూ..16న గురువారం తెల్లవారు జామున ఉదయం 5గం.లకు అభిషేకము,తదుపరి అమ్మవారి అలంకరణ,హవన కార్యక్రమము,ఉ.9గం.లకు ప్రసాదం,అన్న దాన కార్యక్రమము, ఉంటుందని,రాత్రి 8గం.ల నుండి సంపూర్ణ రాత్రి వరకు అమ్మవారి గోందల్ కార్యక్రమ నిర్వహించబడునని తెలిపారు.కావున భక్తులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమములో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని,తీర్థ ప్రసాదములు,అన్నదాన కార్యక్రమంలో పాల్గొని శ్రీతులజా భవాని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని,జగన్మాత కృపకు పాత్రులు కాగలరని మనవి చేసారు.

తెలంగాణ ప్రభుత్వం
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
'ఇ'- ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం: 03/EE/CIR-45/SLPZ/CMC/1-3/2026-27 తేది: 15.04.2026
పని యొక్క తరగతి: సివిల్ పనులు. అంచనా మొత్తం (రూ.లక్షల్లో) : 83.00. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ / చివరి తేది మరియు సమయం : 16.04.2026 ఉ.10.30గం., 23.04.2026 ఉ.10.30గం.
అధికారి పేరు మరియు చిరునామా సెల్ నెం: EE, CIR-45, SLPZ, CMC. 9063816949
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-45, CMC.
DIPR.NO. 729-PP/CL/ADVT/1/2026-27 తేది: 15.04.2026

IN THE COURT OF THE HON'BLE VII ADDL JUNIOR CIVIL JUDGE CUM AMM COURTS,RANGAREDDY DISTRICT:: AT :: HAYATH NAGAR
O.S. NO. 194of 2026
Between :
1) Smt Sama Shalini and others ...Plaintiffs
And
1). Sri Manchikati Rajendra and another ...Defendants
To
D2. All Concerned
Please take notice, that the Plaintiffs herein filed the above said suit seeking Declaration, in respect of the suit schedule of property, that they are the legal heirs of Late Sama Janardhan Reddy, the said suit posted to 30.04.2026, for your appearance any person who has/have got objection for the claim of the plaintiffs has/have to appear in the said Court by 10.30 A.M, either in person or through the Counsel, failing which the matter will be decided in your absence.
SCHEDULE OF PROPERTY
All that part and parcel of the Open Plot bearing No.49,admeasuring 150 Sq yards in Sy No.599,600, 601,602,607,608,situate at Turkayamjal Village, Abdullapurmet Mandal, R.R.Dist, bounded by:- North : Plot No.48. South : Open Space in the same Lay Out. East : Plot No.50. West : 30'Wide Road.
By the order of the Hon'ble VII AJCJ CUM AMM R.R.Dist, at Hayath Nagar.
D.GANGADHARAM.
AP/167/92
Advocate
Residence: H.No: 11-9-244, First Floor, S.B.I Colony, Kothapet, Hyderabad - 35.
Phone: 9948094825, 24044825.

IN THE COURT OF THE III ADDL DIST JUDGE:MEDCHAL DIST AT: KUKATPALLY
I.A.NO. 686 OF 2021.
IN
O.S.No. 445 OF 2022
BETWEEN:
SMT.M.INDIRA ...PETITIONER/PLAINTIFF
AND
M.SRINIVASA RAO AND OTHERS ....RESPONDANTS/DEFENDANTS
TO
R.12. White Waters Constructions Private Limited, a Company Incorporated under the companies Act, 1956 and having its registered office at E-11, Vikrampuri Colony, Karkhana, Secunderabad-500009, Represented by its Directors SANJAY SALIKE, S/o Salike Prakash Rao, aged about 50 years, Occ: Business, R/o. H.No.E-11, Vikrampuri Colony, Kharkhana, Tirumalagiri, Hyderabad and AJAY SALIKE, S/o. S/o Salike Prakash Rao, aged about 50 years, Occ: Business, R/o. H.No.E-11, Vikrampuri Colony, Kharkhana, Tirumalagiri, Hyderabad
Please take notice that the above Plaintiff had filed the petition under order 1 Rule 10 of CPC to impleadment of you in O.S. No.445 of 2022 pending on the file of the Hon'ble court of III Addl Dist Judge, Medchal Dist at Kukatpally filed for partition. The above I.A. was posted to 8-6-2026 for your appearance. Hence You are hereby summoned to appear either in person or through your pleader with your defense if any at 10.30 A.M., on the above said date before the above said Hon'ble court, failing which the above said petition shall be heard and determined exparte.
(BY ORDER OF THE IN THE COURT OF THE III ADDL DIST JUDGE: MEDCHAL DIST; AT: KUKATPALLY)
Sd/- M/S S.V.RAMANA RAO
ADVOCATE
VIDYANAGAR, HYDERABAD
COUNSEL FOR PETITIONER

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE; CITY CIVIL COURT; AT HYDERABAD.
O.S. No. 231 of 2026
BETWEEN:
1) Sri. Uday Narayan, S/o. Late Satya Narayan, R/o. H.No. 3-4-825, 826, Flat No. 504, 5th Floor, Poulomi Padmavati Apartments, Barkatpura, Hyderabad - 500 027.
2) Smt. Meghna Kutty, W/o. Umesh Kutty, D/o. Late Amar Jyothi Jaiswal, R/o. H.No. 3-5-986, Satyoday, Narayanaguda, Himayathanagar, Hyderabad 500 029. Presently Residing at # 148, Blackburn Road, Glen Waverley, VIC 3150, AUSTRALIA.
3) Sri. Ashish Jaiswal, S/o. Uday Narayan, R/o. H.No. 3-4-825, 826, Flat No. 504, 5th Floor, Poulomi Padmavati Apartments, Barkatpura, Hyderabad - 500 027. ...Plaintiffs
AND
1. The M.R.O., Himayathnagar, Himayathnagar, Hyderabad.
2. ALL CONCERNED ...Defendants
To
ALL CONCERNED
Whereas the above named plaintiffs has got filed above suit No. 231 of 2026 filed by the plaintiffs to declare as legal heirs of the Late Amar Jyoti Jaiswal and the above suit is posted to 01-05-2026 at 10.30 A.M. in the above said Hon'ble court for appearance of all concerned to be declared as Legal Heirs of Late Amar Jyoti Jaiswal and any person claiming for their right in the Schedule of Property bearing Municipal H.No. 3-5-984/2, admeasuring 70.00 Square Yards or 58.52 Square Meters, situated at Narayanaguda, Himayathnagar, Hyderabad. T.S. That the property is acquired through Registered Family Partition Deed No. 5635 of 2016, Dt. 22-09-2016, and bounded by: NORTH: Keshav Smarak Kanya Vidyalaya; SOUTH: Public Way; EAST: House of Sunanda Devi; WEST: Keshav Smarak Kanya Vidyalaya, they are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on 01-05-2026 at 10-30 a.m. for hearing of the said case or else set exparty orders will be passed.
// BY ORDER OF THE COURT //
M. VEERA PRASADA CHARY, K. RAVINDER, S. SRINIVAS, ADVOCATES, # Flat No. 11, 2nd Floor, MIG-II, Block-26, Bhaglingampally, Hyderabad-500 044. Cell: 98490 69870

IN THE COURT OF HON'BLE 1st ADDL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT MEDCHAL
O.S.No.146 of 2026
Between:
Sm.Maramreddy Rekha & others ...Plaintiffs
AND
1. The Tahsildar, Bachupally-Mandal,
2. All Concerned ...Defendants
To
1. The Tahsildar, Bachupally-Mandal, R.R.District-District (D-1)
2. All Concerned (D-2)
NOTICE
Whereas the above named plaintiffs have filed the Above suit i.e., O.S.No.146 of 2026 on the file of the Hon'ble 1st Additional Junior Civil Judge: Medchal Malkajgiri District at Medchal for seeking the relief of declaration to declare the Plaintiffs No-1 to 3 are the lawful legal heir of Late Sri.Maramreddy Sreedhar and for other relies. The Hon'ble Court was order to issue notices to all concerned through paper publication and posted the matter to 20-04-2026. Therefore, all concerned please take notice and anybody having any objections for the same, please appear before the Hon'ble Court on 20-04-2026 at 10.30 am either in person or through an advocate to oppose the suit claim and if fails, the matter will be decided in your absence ex-parte basing on the documents available on record.
(BY ORDER OF COURT)
Sd/-Sri.P.V.V.Gopala Krishna Murthy
Sri. Nyapathi Jaipal,
Counsel for plaintiffs
O/0.MIG-II, Block No.27, Flat No.5, Baghlingampally, Hyderabad-44
Phone: 9440737080

IN THE COURT OF HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT RAJENDRANAGAR
O.S.NO. 157 OF 2026
BETWEEN:
1. Smt. P.Vijaya Laxmi W/o Late P.Shiva Kumar Das, Aged about 48 years, Occ: House Wife, R/o H No. 18-3-491, Aliabad, Hyderabad
2. Pallati Akhilesh Das S/o Late P.Shiva Kumar Das, Aged about 26 years, Occ: Student. R/o H No. 18-3-491, Aliabad, Hyderabad
3. Pallati Harshini D/o Late P.Shiva Kumar Das, Aged about 23 years, Occ: Student, R/o H No. 18-3-491, Aliabad, Hyderabad
4. Smt. P.Madhavi W/o Late Pallati Sridhar Das, Aged about 44 years, Occ: House Wife, R/o H No. 18-3-493, Aliabad, Hyderabad
5. P. Yashwanth Kumar Das S/o Late Pallati Sridhar Das, Aged about 22 years, Occ: Student, R/o H No. 18-3-493, Aliabad, Hyderabad
6. P. Hari Chandana D/o Late Pallati Sridhar Das, Aged about 24 years, Occ: Student, R/o H No. 18-3-493, Aliabad, Hyderabad ... PLAINTIFFS
AND
1.THE TAHSILDAR, SHAMSHABAD MANDAL, RANGA REDDY DISTRICT
2. ALL CONCERNED ... DEFENDANTS
NOTICE
To,
All concerned (Defendant No. 2)
Please take notice that the above named Plaintiffs have filed the above Suit for Declaration to declare the Plaintiffs No. 1 to 3 as the SURVIVING LEGAL HEIRS of deceased Late Sri Pallati Shiva Kumar Das who died intestate on 22-06-2025 leaving behind the Plaintiffs No. 1 to 3 as his surviving legal heirs AND Plaintiffs No. 4 to 6 as the SURVIVING LEGAL HEIRS of deceased Late Sri Pallati Sridhar Das who died intestate on 15-12-2025 leaving behind the Plaintiffs No. 4 to 6 as his surviving legal heirs AND Consequently to declare the Plaintiffs as successors, owners and possessors of Suit Schedule Property being the legal heirs of Late Sri Pallati Shiva Kumar Das and Late Sri Pallati Sridhar Das respectively. The Hon'ble Court has been pleased to order issuance of notice through paper publication. Therefore, any person or persons having any objection, claim, or interest in respect of the Suit Schedule Property or the reliefs sought in the suit are hereby required to appear before the Hon'ble Court on 30-04-2026 at 10:30 A.M., either in person or through an Advocate, and file their objections, if any. Failing which, the matter will be heard and decided ex parte based on the material available on record, in accordance with law.
SCHEDULE OF PROPERTY: All that the Open Plot bearing No.3516 in Survey No.39, admeasuring 200 square yards (167.2 square meters), situated at Jukal Village, Shamshabad Mandal, Ranga Reddy District under the jurisdiction of S.R.O. Shamshabad and bounded by: NORTH: Plot No. 3515, SOUTH: Plot No. 3517, EAST: Plot No. 3533, WEST: Layout Road.
By order of the court
Sd/- DUGGU UMA MAHESHWAR
ADVOCATE
Flat No. 303, Falcon's Crest Apartment, H. No. 5-1-561, Syed Jung Lane, Bank Street, Troop Bazar, Kothi, Hyderabad
mahesh9duggu@gmail.com
Mobile # 9949226725

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ డ్రైవ్

నేరేడ్ మెట్ , ఏప్రిల్ 15,ప్రభాతవార్త :
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచే విధంగా నిర్వహించిన మెగా జాబ్ డ్రైవ్ ఘనంగా జరిగింది. కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ మరియు మ్యాజిక్ బస్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బండి రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు ఉపాధి అవకాశాలను కూడా దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో ముందుకు రావాలంటే నైపుణ్యాలు, పట్టుదల, సమయపాలన ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ జాబ్ డ్రైవ్‌లో హెటిరో, లైరోస్, నవతా ట్రాన్స్‌పోర్ట్ తదితర సుమారు 20 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. వివిధ విభాగాలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అందులో 150 మందిని ప్రాథమికంగా ఎంపిక చేసినట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు.కళాశాల కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. ఎస్. రాజేశ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం డిగ్రీ సాధనతోనే ఆగిపోకుండా, చదువుతున్నప్పుడే ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యవసరమని తెలిపారు.గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సమానంగా కార్పొరేట్ అవకాశాలను అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ ద్వారా అనేకమంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించడం విశేషమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. అడవి రాజు, అకడమిక్ కోఆర్డినేటర్ గుణాకర్, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్రతినిధి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర నగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

నేరేడ్ మెట్ , ఏప్రిల్ 15,ప్రభాతవార్త :
ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను సుమారు రూ.10 లక్షల వ్యయంతో ప్రారంభించినట్లు మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ తెలిపారు. కాలనీలో నివసిస్తున్న ప్రజలతో కలిసి ఈ పనులకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, కాలనీలో దీర్ఘకాలంగా ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు ఈ పనులు చేపట్టినట్లు చెప్పారు. పనులు పూర్తయిన అనంతరం మురుగు నీటి సమస్య పూర్తిగా తగ్గి ప్రజలకు శుభ్రమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.స్థానికుల సహకారంతో పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, బ్రహ్మయ్య, కిషోర్, విజయ్ కుమార్, లావణ్య, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

గౌర శశిధర్‌కు దళిత రత్న అవార్డు ప్రదానం

గౌర శశిధర్ కు దళిత రత్న అవార్డును అందజేస్తున్న తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక అధ్యక్షుడు ఎస్. కుమార్ తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:
మూసాంబాగ్‌కు చెందిన సీనియర్ నాయ కులు, ప్రముఖ సం ఘ సేవకులు గౌర శశిధర్ కు రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డును ప్రకటించింది. నగరంలో జరిగిన కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.ఎస్ కుమార్ దళిత రత్న అవార్డును గౌర శశిధర్ కు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజానికి తాను చేసిన సేవలను గు ర్తించి రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డును అందజేయడం సంతో షకరంగా ఉందని తెలిపారు. మరింత బాధ్యతతో సమర్థవంతంగా సమాజానికి తమ వంతు సేవలను విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి దళిత రత్న అవార్డును అందుకున్న గౌర శశిధర్ కు పలువురు నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడమే తమ లక్ష్యం : చైర్మన్ ఉదయ్ భాస్కర్ రావు

ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం...

కుషాయిగూడ ,ఏప్రిల్ 15 ,ప్రభాతవార్త
విద్యార్థుల్లో దాగి ఉన్న పలు రకాల ప్రతిభ పాటవాలను వెలికి తీసే క్రమంలో తమ సంస్థ కృషి చేస్తుందని న్యూ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ఉదయభాస్కరరావు పేర్కొన్నారు.ఇంటర్ ఫలితాల్లో న్యూ చైతన్య జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు ద్వితీయ సంవత్సర విద్యార్థిని కె .అంజలి 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించినది, తన తండ్రి పెయింటింగ్ పనిచేస్తూ ఒక సాధారణమైన కుటుంబం నుంచి వచ్చి నా అమ్మాయి రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించటం గర్వకారణంగా భావిస్తుంది. అదే విధము మిగతా విద్యార్థి విద్యార్థులు మైథిలి బీపీసీ లో 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించినది. ప్రథమ సంవత్సర విద్యార్థి టి స్నేహనస్త ఎంపీసీ లో 470 మార్కులకు గాను 466 మార్కులు వచ్చాయి. ప్రథమ సంవత్సర విద్యార్థి జాన్వీ సోనీ బిపిసి లో 440 మార్కులకు గాను 435 మార్కులు వచ్చాయి. ప్రథమ సంవత్సర విద్యార్థి రోహిత్ మిశ్రా ఎస్ఈసీ లో 500 మార్కులకు గాను 488 మార్కులు వచ్చాయి.న్యూ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ టి ఉదయ భాస్కర్ రావు గారు ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను క్యాష్ అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ టి ప్రదీప్ , శ్యామ్ , అనిల్ , వెంకటేష్ ప్రిన్సిపాల్ , వంశీ పల్లవి , మరియు సురేందర్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలి : ట్రాఫిక్ ఏసిపి చంద్రకుమార్

మలక్ పేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:
ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలని చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ ఏసిపి చంద్రకుమార్ పేర్కొన్నారు. అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా మలక్ పేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే సందర్భంగా అరైవ్, అలైవ్ సేఫర్ రోడ్స్ కోసం తెలంగాణ" అనే అవగాహన కార్యక్రమాన్ని సెంట్ డొమినిక్ స్కూల్ విద్యార్థులతో కలిసి మూసారంబాగ్ చౌరస్తా వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏసీపి చంద్రకుమార్ మాట్లాడుతూ రోడ్లపై సురక్షితమైన, బాధ్యతాయుతమైన ప్రయాణంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు. ముఖ్యంగా పిల్లలు ప్రయాణించే సమయంలో తల్లిదండ్రులు, సంరక్షకులు తీసుకోవలసిన జాగ్రత్తలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. రోడ్ సేఫ్టీ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ వినియోగం, అధిక వేగం నివారణ, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని అవగాహన కల్పించారు. అలాగే రాంగ్ సైడ్ డ్రైవింగ్, లేన్ డిసిప్లిన్, సురక్షిత ఓవర్‌టేకింగ్ పై కూడా వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలను స్పష్టంగా వివరించారు.పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. రెండు చక్రాల వాహనాలపై ప్రయాణించే పిల్లలకు తప్పనిసరిగా హెల్మెట్ ధరింప చేయాలని,పిల్లలను వాహనం ముందు నిలబెట్టుకుని ప్రయాణించకోడదనీ,పిల్లలను సురక్షితంగా కూర్చోబెట్టుకోవాలని సూచించారు. నాలుగు చక్రాల వాహనాల్లో సీట్ బెల్ట్ మరియు చైల్డ్ లాక్ వినియోగించాలని తెలిపారు. వాహనాల్లో పిల్లలను ఒంటరిగా వదిలివేయకూడదని,రోడ్డును దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ ఉపయోగించడం, రెండు వైపులా చూసుకోవడం వంటి ప్రాథమిక నియమాలు పిల్లలకు నేర్పించాలని పేర్కొన్నారు.వాహనాల్లో పిల్లలను అధికంగా ఎక్కించకూడదని,స్కూల్ వాహనాల్లో ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని,తల్లిదండ్రులు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ పిల్లలకు ఆదర్శంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మలక్ పేట ఏసీపీ కె. సుబ్బా రామిరెడ్డి, మలక్‌పేట ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ కె. రామకృష్ణ, సెంట్ డొమినిక్స్ పాఠశాల ప్రిన్సిపాల్ అంకిత రెడ్డి, ఎస్ఐలు నర్మద, కె. రాము, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమ, నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏసిపి చంద్రకుమార్, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ తదితరులు

బడంగ్‌పేట్ సర్కిల్ డిసి సమ్మయ్యను కలిసిన కాలనీ సంఘాలు

-ఇంటి పన్నుల తగ్గింపు కోసం వినతిపత్రం ఇచ్చిన రవీందర్‌రెడ్డి

-మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు డిసికి సమస్యను వివరించిన అధ్యక్షులు

మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు బడంగ్‌పేట్ డిప్యూటీ కమీషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న మేకల రవీందర్‌రెడ్డి, కాలనీ సంఘాల అధ్యక్షులు

సరూర్‌నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: ప్రస్తుత జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్-16 కిందకు వచ్చిన గత మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలో భారీగా పెరిగి ఉన్న ఇంటి పన్నులను తగ్గించే విషయమై రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మాజీ ఉప సర్పంచ్ మేకల రవీందర్‌రెడ్డి, పలు కాలనీ సంఘాల అధ్యక్షులు బుధవారం డిప్యూటీ కమీషనర్ సమ్మయ్యకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్న సమయంలో జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలో అప్పటి అధికారులు భారీగా ఇంటి పన్నులు పెంచారు. అప్పట్లో పక్కనున్న బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోనే కాకుండా జిహెచ్ఎంసి పరిధిలో ఎక్కడా లేని విధంగా అంతే కాకుండా సంపన్నులు నివసించే జూబ్లిహిల్స్, బంజారాహిల్స్‌లలో కంటే ఎక్కువగా మీర్‌పేట్, జిల్లెలగూడలలో పన్నులు ఉండడం ప్రజలకు భారంగా మారింది. ఈ నేపథ్యంలో స్థానిక మాజీ ఉప సర్పంచ్ మేకల రవీందర్‌రెడ్డి ఇటీవల ముందుకు వచ్చి కాలనీ సంఘాలు, కాలనీల ప్రజలతో సమావేశమై పలు తీర్మాణాలు చేశారు. ఇందులో భాగంగా తగ్గించే వరకు ఇంటి పన్నులు ఎవరూ చెల్లించవద్దని.. అదే విధంగా ఈ సమస్యను ముందుగా జిల్లా ఇంఛార్జి మంత్రికి ఆ తర్వాత సిఎం దృష్టికి తీసుకెళ్ళాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా గత ఆదివారం రవీందర్‌రెడ్డి పలు కాలనీ సంఘాల అధ్యక్షులతో మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతి పత్రం సమర్పించి సమస్య వివరించగా ఆయన స్పందించి పన్నుల తగ్గింపుకు సహకరిస్తామనీ ఈ మేరకు బడంగ్‌పేట్ సర్కిల్ డిసిని కలిసి వినతి పత్రం ఇవ్వాలని సూచించారు. ఈ నేపథ్యంలో మంత్రి ఆదేశాల మేరకు బుధవారం రవీందర్‌రెడ్డి, కాలనీ సంఘాల అధ్యక్షులు బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో డిసి సమ్మయ్యను కలిసి వినతి పత్రం సమర్పించి సమస్యను వివరించారు. దీంతో డిసి సమ్మయ్య సానుకూలంగా స్పందిస్తూ పన్నుల సవరణ విషయమై జిహెచ్ఎంసి ఉన్నతాధికారులను సంప్రదించి ఆ తర్వాత జిహెచ్ఎంసి కమీషనర్ దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు. తదుపరి మంత్రి శ్రీధర్‌బాబుకు నివేదిస్తామని ఆయన వెల్లడించారు. కాగా మంత్రి ఆదేశాల మేరకు డిసిని కలిసిన వారిలో మేకల రవీందర్‌రెడ్డితో పాటు అశోక్‌రెడ్డి, వెంకటయ్య, సుకుమార్, రామకృష్ణారెడ్డి, వరహాలరావు, ఎస్ఎల్‌కె శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి ఉన్నారు.

రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి హఠాన్మరణంతో బిజెపిలో విషాదఛాయలు

-భౌతికకాయం వద్ద విలపించిన అందెల శ్రీరాములు యాదవ్

-కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

-అంతిమ యాత్రలో రామకృష్ణారెడ్డికి వందలాది మంది అంతిమ వీడ్కోలు

విషణ్ణ వదనంతో రామకృష్ణారెడ్డి అంతిమయాత్రకు వచ్చిన అందెల శ్రీరాములు యాదవ్

సరూర్‌నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపిలో కీలకంగా మారి అవినీతి అక్రమాలపై గళం విప్పిన పార్టీ అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి హఠాన్మరణం పార్టీ వర్గాల్లో విషాద ఛాయలు నింపింది. నిత్యం పార్టీ కార్యకలాపాల్లో బిజీగా ఉంటూ అవినీతి అక్రమాలపై ప్రశ్నించే రామకృష్ణారెడ్డి ఆత్మహత్య చేసుకున్నారనే వార్తను జీర్ణించుకోలేకపోయారు. స్వగ్రామం బడంగ్‌పేట్ అయినా నాదర్‌గుల్‌లోని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కేంద్ర కార్యాలయానికి కూతవేటు దూరంలో నివాసం ఉంటూ పార్టీకి పని చేస్తున్న ఆయన బుధవారం ఉదయం విగత జీవుడై ఉండడం పార్టీ వర్గాలను కలచివేసింది. జరిగిన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ కన్నీరు మున్నీరయ్యారు. సమాచారం అందగానే హుటాహుటిని రామకృష్ణారెడ్డి నివాసానికి చేరుకున్న ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన రామకృష్ణారెడ్డి అందించిన సేవలు గుర్తు చేసుకొని శోకసంద్రంలో మునిగిపోయారు. సాయంత్రం బడంగ్‌పేట్‌లోని తండ్రి నివాసానికి రామకృష్ణారెడ్డి భౌతికకాయం రాగానే అందెలతో పాటు పలువురు బిజెపి నేతలు, కార్యకర్తలు కన్నీరు మున్నీరయ్యారు. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో బడంగ్‌పేట్ శోకసంద్రమైంది. అలుపెరుగని నాయకునిగా ఎనలేని ధైర్య సాహసాలతో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలు, అక్రమ మదర్సాలపైన అదే విధంగా బడంగ్‌పేట్‌లో అవినీతి అధికారులు, పాలకులపై విమర్శన గళం విప్పి నేరుగా ప్రశ్నించే రామకృష్ణారెడ్డి గళం శాశ్వతంగా మూగబోవడంతో పార్టీ శ్రేణులు ఖిన్నులయ్యాయి. చాలా సంవత్సరాల క్రితం బడంగ్‌పేట్ మాజీ ఎంపిటిసి గౌర వెంకటేశ్ ఆకస్మిక మృతి చెందిన సమయంలో వచ్చిన జనం, యువకుల విషాద సమయాన్ని తిరిగి రామకృష్ణారెడ్డి మృతి గుర్తుకు తెచ్చింది. వందలాది మంది రామకృష్ణారెడ్డి అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించారు. బడంగ్‌పేట్‌లోని ప్రధాన స్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు సాయంత్రం జరిగాయి. అంతకు ముందు చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి బడంగ్‌పేట్‌కు వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి వెళ్ళారు. అంత్యక్రియల్లో అందెల శ్రీరాములు యాదవ్, కొలన్ శంకర్‌రెడ్డి, ఆర్‌కెపురం మాజీ కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డితో పాటు వందలాది మంది బిజెపి నాయకులు, కార్యకర్తలు, బడంగ్‌పేట్ గ్రామస్తులు, రాజకీయాలకతీతంగా స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఆర్టిజన్ల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలి : జెఏసి చైర్మన్ రాము

అస్మాన్ ఘడ్ విద్యుత్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సౌత్ సర్కిల్ జేఏసీ చైర్మన్ రాము, సోషల్ మీడియా కన్వీనర్ సుధాగాని సురేష్ గౌడ్, సమ్మెకు మద్దతు పలుకుతున్న మడిగల విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:
విద్యుత్ ఆర్టిజన్ల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సౌత్ సర్కిల్ జేఏసీ చైర్మన్ ఎం. రాము, సోషల్ మీడియా కన్వీనర్ సుధాగాని సురేష్ గౌడ్ లు పేర్కొన్నారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ అస్మాన్ ఘడ్ డివిజన్ ఆధ్వర్యంలో విద్యుత్ ఆర్టిజన్, అన్ మ్యాన్డ్, పీస్ రేటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆస్మాన్ ఘడ్ విద్యుత్ కార్యాలయం వద్ద 8వ రోజు నిరవధిక సమ్మె కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టిజన్ల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా సిపిఐ (ఎం)పార్టీ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్, సిఐటియు హైదరాబాద్ జిల్లా కార్యదర్శి శ్రవణ్ కుమార్ తదితరులు విచ్చేసి ఆర్టిజన్లకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేశారని, ఆర్టిజన్లను కూడా రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో ఆర్టిజన్లు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుభాష్, ఆంజనేయులు, ముజీబ్, షఫీ, సుజాత, అశోక్, శ్రీకాంత్, మహమూద్ హాలియా నాయక్ రమేష్ నాయక్ బాయి, ఫయిం బాయ్, గాబ్రియల్, మహ్మద్ తైసిన్, ప్రభాకర్, దాస్, సైయద్ షఫీ, శ్రీధర్ , మల్లీశ్వరి రుక్యా, సరిత పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

-సంతోష్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఆసిఫ్

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

సైదాబాద్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సంతోష్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఆసిఫ్ అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రగతి పాలనలో భాగంగా అరైవ్..అలైవ్ పేరిట ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సంతోష్‌నగర్‌లో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని వాహనదారులు, బాటసారులు, ట్రాఫిక్ పోలీసులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే వారు కూడా చట్ట ప్రకారం శిక్షార్హులేనని ఆయన స్పష్టం చేశారు. ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనం నడుపరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

నార్మల్ మదర్ డెయిరీ అవకతవకలపై విచారణ ప్రారంభం

విచారణ చేవడుతున్న డీసీఓ సుధాకర్

హయత్ నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :
నార్మల్ మదర్ డెయిరీలో పదేళ్లుగా జరిగిన అవకతవకలపై సొసైటీ మాజీ డైరెక్టర్ లింగయ్య ఇచ్చిన పిర్యాదుపై రంగారెడ్డి డీసీఓ సుధాకర్ విచారణ ప్రారంభించారు. సంస్థ 70 కోట్ల మేర నష్టాలలో కురుకు పోవడానికి కారణాలను తెలుసుకునే నేపథ్యంలో మాజీ ఛైర్మెన్లు, పాలకవర్గ సభ్యులు, అధికారులు మొత్తం 42 మందికి డీసీఓ నోటీసులు జరీచేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన బుధవారం మాజీ ఛైర్మన్లు జితేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీకర్ రెడ్డితో పాటు కొంతమంది డైరెక్టర్ల ను విచారించారు. 17 ప్రశ్నలకు సంబంధించి ప్రశ్నావలిని వారికి అందించి రెండు రోజుల్లో సమాధానం ఇవ్వాలని సూచించారు. మూడు రోజుల పాటు విచారణ కొనసాగుతుందని పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని డీసీఓ తెలిపారు.

చిన్నారికి అండగా నిలిచిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

తుర్కయంజాల్ ఏప్రిల్15,ప్రభాతవార్త
తెలంగాణ ఉద్యమకారుడు, ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ బ్రాహ్మణపల్లి వాసి నక్క జంగయ్యగౌడ్ కుటుంబానికి భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అండగా నిలిచారు. బీజేపీ తుర్కయంజాల్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జంగయ్యగౌడ్ బుధవారం హైదరాబాద్‌లో బూర నర్సయ్యగౌడ్‌ను కలిశారు. కాలేయం సమస్యతో బాధపడుతున్న తన కుమార్తె అనుష పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుష వైద్యానికి సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రప్రభుత్వ పథకం కింద రూ.2.50లక్షలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఇంటర్మీడియట్ ఎంఇసి పరీక్ష ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ మార్క్ సాధించిన మాస్టర్ మైండ్ విద్యార్థి

మలక్ పేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:
ఇంటర్మీడియట్ జూనియర్ ఎంఇసి విభాగంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థి డి.వర్ష 496/500 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ మార్క్ సాధించారని మాస్టర్ మైండ్స్ హైదరాబాద్ బ్రాంచ్ జోనల్ అడ్మిన్ ప్రిన్సిపాల్ ఎస్.వి.ఆర్, ఎస్. ఎం, వలి, అకాడమిక్ ప్రిన్సిపల్ ఆంజనేయరెడ్డి, అశోక్ కుమార్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దిల్ షుక్ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో కె.గాయత్రి వర్ధిని, ఆర్.సిరి నిత్య లు 991/1000 మార్కులు సాధించి స్టేట్ టాప్ మార్కులు సాధించారని వివరించారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో 50 మందికి పైగా 490 మార్కులు, ఆపైన మార్కులు సాధించారాని, సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో 50 మందికి పైగా 980 మార్కులు, ఆపైన మార్కులు సాధించారని తెలిపారు. మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల అత్యున్నత బోధనా విధానం, క్రమశిక్షణ విద్యార్థుల విజయానికి కారణమని పేర్కొన్నారు. విద్యార్థులు అందరూ కూడా ఇంటర్మీడియట్ ఎంఇసి తో పాటు సీఏ కోర్సు చదువుతున్నారని వివరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు.

అమాయకులైన అమ్మాయిలను లవ్ జిహాద్ పేరుతో మోసం

- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చికోటి ప్రవీణ్ కుమార్

సైదాబాద్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: ఐఎస్ సదన్, సైదాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కొందరు యువకులు లవ్ జిహాద్ పేరుతో అమాయకులైన అమ్మాయిలను మోసం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చికోటి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు చౌరస్తాలు, అమ్మాయిల హాస్టల్స్ వద్ద కొందరు ఆకతాయిలు అడ్డా వేస్తూ అమ్మాయిలను, గృహిణులను ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు తన దృష్టికి రావడం జరిగిందన్నారు. దీని గురించి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడడం జరిగిందని, తగిన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. లవ్ జిహాద్ పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

హనుమాన్ దేవాలయంలో ఘనంగా లక్ష తమలపాకుల పూజ

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సైదాబాద్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:
కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో స్వామి వారికి లక్ష తమలపాకుల పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు దేవాలయ కార్యనిర్వాహణాధికారి లావణ్య, పాలక మండలి ఛైర్మన్ సత్యనారాయణరెడ్డిలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరంన దేవాలయ అర్చకులు వేద మంత్రోశ్చారణల మధ్య ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ముద్ద రాజేశ్వరి, మాజీ ధర్మకర్తలు ముద్ద కళ్యాణ్, మధుసాగర్, యాదిరెడ్డి, మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి కార్యాలయంలో లక్ష్మీ పూజ

పూజలో పాల్గొన్న ఎల్ఐసి అధికారులు, ఏజెంట్లు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:
భారతీయ జీవిత బీమా సంస్థ దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ కార్యాలయంలో నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభం సందర్భంగా బుధవారం లక్ష్మీపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీకాంత్‌నాయక్ మాట్లాడుతూ గత సంవత్సరం తమ బ్రాంచ్‌కు కేటాయించిన టార్గెట్‌ను దిగ్విజయంగా పూర్తి చేశామన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి మా టార్గెట్ 3వేల పాలసీలు 25కోట్ల ప్రీమియంను సాధిస్తామని, డివిజన్ ఆల్ ఇండియా స్థాయిలో డిసెంబర్ నాటికి టార్గెట్ పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం కొత్త పాలసీలు రావడం జరిగిందన్నారు. సింగిల్ ప్రీమియం గ్యారెంటెడ్ బోనస్, షార్ట్‌టర్మ్, గ్యారంటెడ్ పెన్షన్ పాలసీలు రావడం జరిగిందన్నారు. పాలసీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఎల్ఐసి ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లియాఫీ బ్రాంచ్ ప్రెసిడెంట్ రామస్వామి, సెక్రటరీ సతీష్, ట్రెజరర్ అనంతరెడ్డి, ఆల్ ఇండియా లియాఫీ ఐటీ చైర్మన్ బి.శ్రీరామ్, ప్రెస్ పబ్లిసిటీ చైర్మన్ జన్నేపల్లి శ్రీనివాసరెడ్డి, కే.సుబ్బారావు, పి.శ్రీనివాస్, పాండురంగం, మహేందర్ బ్రాంచ్ సిబ్బంది, ఏజెంట్లు పాల్గొన్నారు.

మహిళా బిల్లుతో చారిత్రాత్మక అడుగు : మాజీ కార్పొరేటర్లు

ప్రధాని చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ కార్పొరేటర్లు జంగం శ్వేత, కొత్తకాపు అరుణ

సైదాబాద్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం వల్ల మహిళా సాధికారత దిశగా మన దేశం మరో చారిత్రాత్మక అడుగు వేస్తుందని సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, ఐఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డిలు అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కు చట్ట బద్ధత కల్పించాలన్న కేంద్రం నిర్ణయాన్ని హర్షిస్తూ ప్రధాని నరేంద్రమోడి చిత్ర పటానికి వారు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం భాగ్యనగర్ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. నారీ శక్తికి వందనంతో దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ సిటిజన్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సుభాష్ చందర్జీ, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు నిరంజన్ యాదవ్ పాల్గొన్నారు.

శ్రీ కోదండ రామాలయం కమిటి కార్యవర్గం ఎన్నిక

ఆలయ కమిటి అధ్యక్షునిగా మర్రి రంజిత్‌రెడ్డి నియామకం

హబ్సిగూడ శ్రీ కోదండ రామాలయం కమిటి కార్యవర్గ సభ్యులతో అధ్యక్షుడు మర్రి రంజిత్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : హబ్సిగూడలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయం నిర్మాణ నిర్వహణ సంఘం కమిటిని కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకుంటూ తీర్మానించారు. ఆలయ కమిటి చైర్మన్‌గా ఎ.యాదవరెడ్డి, అధ్యక్షునిగా మర్రి రంజిత్‌రెడ్డిలు నియమితులైయ్యారు. ఉపాధ్యక్షులుగా కె.వి. రాజిరెడ్డి, ఆర్. శిరీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి. సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా బి.కె.స్వామి, సంయుక్త కార్యదర్శులుగా జి.రవీందర్‌రెడ్డి, టి.రాఘవేందర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా జి. భాను సత్య శివరామ్, జె.వెంకటేశ్వరరెడ్డి, కమిటి మెంబర్లుగా కె.అశోక్ రెడ్డి, కె.దామోదర్ రెడ్డి, ఎం.అరవింద్ రెడ్డి, టి.ధర్మారెడ్డి, సంజయ్ సేథియా, జి. సత్యనారాయణ రెడ్డి, బి. శ్రీనివాస్, సి.హెచ్. మహేందర్ రెడ్డి, టి.ఇందర్ సింగ్,సి.నిరంజన్ రెడ్డి, బి. రామి రెడ్డి, సలహాదారులుగా కె. మల్లారెడ్డి, బి.సుధాకర్ రెడ్డి, ఎం.సుధాకర్‌రెడ్డి నియమితులైనట్లు కమిటి చైర్మన్ యాదవరెడ్డి తెలిపారు. ఆలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. నూతన కమిటి సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటి నేతలు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో రిసోర్స్‌పర్సన్‌లకు శిక్షణ కార్యక్రమం



ఉప్పల్‌లో జరిగిన రిసోర్స్ పర్సన్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్ట్ అధికారి పద్మావతి తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఏఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్‌ల కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం గత మూడు రోజులుగా ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఓరుగల్ సమాఖ్య సిఆర్‌పిలు జి కవిత, జి రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యు సి డి ప్రాజెక్టు అధికారి జె .పద్మావతి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు వాణి ,పుష్పలత, శ్రీధర్ రెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు పునరావాసం కల్పించాలి

నేరేడ్ మెట్ ఏప్రిల్ 15,ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా చర్యల పేరుతో మల్కాజిగిరి ప్రాంతంలో రహదారుల ఇరువైపులా వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులను ఎటువంటి ముందస్తు సూచనలు లేకుండా తొలగించడం వివాదాస్పదంగా మారింది. ఈ చర్యతో పలువురు స్ట్రీట్ వేండర్లు జీవనోపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చిరు వ్యాపారులను అకస్మాత్తుగా తొలగించడం వల్ల వారు పూర్తిగా రోడ్డుపాలైపోయారని, వారికి తక్షణం పునరావాసం కల్పించడంతో పాటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్యేలు స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యను గుర్తించిన జోనల్ కమిషనర్ త్వరలోనే మల్కాజిగిరి పరిధిలో ప్రత్యామ్నాయంగా స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.కె. శ్రీనివాస్, వాసంశెట్టి శ్రీనివాస్, ధనరాజ్, రమేష్ గౌడ్, బాలచందర్ గౌడ్, కిరణ్, గణేష్, రాకేష్, ఆకారం సాయి,చిరు వ్యాపారుల తరఫున భాషా, యాదగిరి, నాగరాజు, శేఖర్, సురేష్ పాల్గొన్నారు.